యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్స్.
ప్యాకరి మధురోడు తిరుచినాపల్లి
కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి
చంద్రా క్వాలిటి వజ్రములు
ఆభరణములకు ప్రసిద్ధి చెందినవి
అన్నివూళ్లలో షరాబువ్యాపారులవద్ద దొరకును.
నమ్మకమైన సీల్ లాట్లు
నూతిR శ్రీరాములు శెట్టి. M.S. కృష్ణమూర్తి శెట్టి
ప్రొప్రయిటర్లు
N. ఆదినారాయణ శెట్టి N. రంగరాజులు నాయుడు

ఆంధ్రపత్రిక

316062

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 11-7-1944 No 87

ప్రసిద్ధ చర్చి విధ్వంసంలో అనేకమంది మరణం

దక్షిణ ఇంగ్లండుపై రెక్కల బాంబుల దాడి

లండన్, జూలై 9: జర్మన్ రెక్కల బాంబులు ఈరాత్రి దక్షిణ ఇంగ్లండుపై పడి నష్టాలను, ప్రమాదాలనూ కలిగించినవి.

దక్షిణ ఇంగ్లండుపైన, లండన్ మండలంపైనా రెక్కలబాంబులు పడుతున్నందువల్ల స్త్రీలు, బాలబాలికలు ఆ ప్రాంతాలనుంచి ఖాళీచేసి పోతున్నారు. వెయ్యి వెయ్యిమంది బాలబాలికలను ఒక మూలగా జరచేసి ఎక్కడికో చేరుస్తున్నారు

లండన్‌లోని లోతు షెల్టర్లను ప్రజలు రాత్రిపూట ఉపయోగిస్తున్నారు.

లండనులో నెల్సిండన్ బ్యారెక్స్‌వద్ద వున్న ప్రసిద్ధ 'గార్డన్ చాపెల్' చర్చి భవనం ఇటీవల రెక్కల బాంబుపడి నాశనమైంది. ప్రార్థన జరుగుతున్న సమయంలో నీ ప్రమాదం సంభవించింది. 200 మొదలు 250 మంది వరకూ లోపలవున్నారు. చాలామంది మరణించారు. సాయుధ దళాలకు చెందిన స్త్రీలకు కూడా అపాయాలు సంభవించినవి. కర్నల్‌లార్డ్ ఎడ్వర్డ్ హేగ్ ఈ ప్రమాదంలో మరణించాడు.

2 వ పేజీ చూడుడు

అధ్యక్షులు మార్గెంతో

అంతర్జాతీయ ద్రవ్యనిధి

ఫ్రెంచి ప్రతినిధి అభిప్రాయాలు

బ్రిటన్ వుడ్స్, జూలై 9: అంతర్జాతీయ ద్రవ్య మహాసభకు ఫ్రెంచి ప్రతినిధిగా వచ్చిన ఆండ్రే ఇవ్రెల్ రాయిటర్ విలేఖరికి ఇలా తెలియజేశాడు: అంతర్జాతీయ నిధిని అదనపు సమస్యలతో లంకె కలిపినట్లయితే నేను అట్టి ప్రతిపాదనను ప్రతిఘటిస్తాను. భారతదేశం విషయమై వచ్చిన ప్రతిపాదనలను ప్రతిఘటించడంలో మిగతా యూరపియన్ ప్రతినిధులకు ఫ్రెంచి ప్రతినిధే దారిచూపించాడు. నిధిని బలపరచడానికి జరిగే ఏ ప్రతిపాదన నైనా ఫ్రెంచివారు ఆమోదిస్తారు. సభ్యులుగా వుండేరాజ్యాల ఋణబాధలను తీర్చడానికి వినియోగిస్తే ఈ నిధే నామరూపాలు లేకుండాపోతుంది."

ఈ సమావేశంలో చర్చలు ముగియవా?

వాషింగటను, జూలై 9: అంతర్జాతీయ ద్రవ్యనిధి మహాసభ జులై 20 వ తేదీన సమాప్తంకాక, నిధి ఏర్పాటులో ఏర్పడిన అభిప్రాయ భేదములవల్ల మరొకపర్యాయం సమావేశం కావలసి రావచ్చునని హారీ వైట్ అంటున్నాడు. ఈయన అమెరికా ప్రతినిధివర్గ సభ్యుడు. జులై 20 సభ ముగింపు తేదీగా మనుపు నిర్ణయమవుతుంది.

మాంచెస్టర్, జూలై 9: మాంచెస్టర్ మండలానికి చెందిన రిపబ్లికన్ నియోజక వర్గానికి జరిగిన బై ఎలక్షనులో కన్సర్వేటివ్ పక్ష అభ్యర్థికే కామన్వెల్త్ పక్ష అభ్యర్థికంటే 1760 వోట్లు ఎక్కువ వచ్చినవి.

'పూర్తి విజయం - అంతకు తక్కువ'

దండయాత్రారంభమునకు ముందు అమెరికన్ పారట్రూపు దళాలకు జనరల్ ఐసెన్‌హోవర్ "విజయమో - వీరస్వర్గమో" అని సందేశమిచ్చి వారిని ఉత్సాహపరచుచున్నాడు.

కేన్, లాహాయేపట్టాల పతనం

బ్రిటిష్, కెనడియన్ సేనల విజయాలు

కార్పికెట్ విమానాశ్రయం కూడా లొంగిపోయింది

లండన్, జూలై 9: రైలుమార్గాలకు, రహదార్లకు కూడలి అయిన కేన్‌పట్టణం మిత్రసేనల వశమైనట్లు 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది.

లాహాయే పట్టణంలో కూడా జర్మన్ ప్రతిఘటన అంతమైందనీ, దీన్ని కూడా మిత్రసేనలు పట్టుకున్నవనీ అధికార ప్రకటన.

కేన్‌పట్టణంలో జర్మనులు విపరీతంగా మందుగుండు గనులను పాతిపెట్టారు. లాహాయేకు తూర్పుగా మాంట్‌కాస్టీ అడదీప్రాంతంలోని అమెరికన్ రక్షణస్థానాలపై జర్మన్ పారాషూట్‌దళాలు తీవ్ర ప్రతిఘటనను సాగించినవి. కేన్‌వద్ద జర్మనులకు విశేషనష్టాలు సంభవించినవి; ఈ పట్టణానికి ఆగ్నేయంగా వున్న వెర్సాల్, ఫాంటెయిన్, ఎటాట్ పెనార్డ్ అనే గ్రామాలు కూడా మిత్రసేనలకు వశపడినవి.

స్థానిక విజయాలు

కేన్ పట్టణం మిత్రవశమైనప్పటికీ, దానిచుట్టూ అనేక రక్షణస్థానాలలో జర్మనులు ఇప్పటికీ వున్నారనీ, వారిని క్రమపద్ధతిలో నాశనం చేయడమవుతున్నదని 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది. ఈ ప్రకటనలో వున్న ఇతర వివరాలు యివి: కామాంట్-టిల్లీ ప్రాంతంలో మిత్రసేనలకు కొన్ని స్థానిక విజయాలు లభ్యమైనవి. సెయింటెనీ దిశగా కొంత భూభాగం మిత్రవశమైంది. సెయింట్ డీడాయేవద్ద, సెయింటెనీవద్ద కూడా జర్మన్ ప్రతిఘటన ఎక్కువగానే వున్నది.

కేన్‌కు ఉత్తరంగా వున్న సులోన్, సెయింట్ కాంటెస్ట్, గాల్మంఛీ అనే గ్రామాలలో కూడా శత్రు ప్రతిఘటన సమసిపోయిందని బ్రిటిషు కెనడియన్ సేనలతో వున్న రాయిటర్ ప్రత్యేకవిలేఖరి తెలియజేస్తున్నాడు:

కేన్, లాహాయేపట్టణాలను పట్టుకొని జనరల్ మాంట్‌గోమెరీ సేనలు రెండు విజయాలను సాధించినవి. కేన్‌పై ముట్టడి ప్రారంభమైన 36 గంటలకే యీ రెండు విజయాలు చేకూరినట్లు ప్రకటితమైంది: జర్మనులను కేన్‌పట్టణంనుంచి ఇప్పటికే ఓర్మీకౌల్వ పమటిఒడ్డుకు, దక్షిణపు ఒడ్డుకు తరిమివేశారు. జర్మనులు పట్టణాన్ని చాలా వరకు ధ్వంసంచేశారు. కేన్ పతనంతో సెయింట్ కాంటెస్ట్ మొదలు ఫ్రాంక్‌విల్లీవరకు వున్న త్రికోణాకార విస్తీర్ణం తగ్గిపోయింది. పశ్చిమదిశగాపోతున్న మిత్రసేనలు సెయింట్ జర్మన్‌లాబ్లాంకీ హెర్బీలకు చేరినవి.

లాహాయే పట్టణంకూడా సర్వం నాశనమైంది. ప్రాచీన చర్చిభవనాల గోపురాలు శిథిలమై పోయినవి.

2-వ పేజి చూడుడు



రాజాజీ సూచనలయెడ జిన్నా వైఖరి

లీగ్ కార్యవర్గం విచారిస్తుందని లీగ్‌నాయకుని జవాబు

రాజాజీసూచనకు ఆశీస్సులు ఇవ్వడంలో గాంధి సాహసం

మహాత్ముని సమరసభావం : జిన్నా ఆడంబరం

(స్వకీయ విలేఖరి)

పంచగని, జూలై 9: తమకు, జిన్నాగారికి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రకటిస్తూ, శ్రీ సి. రాజగోపాలాచారిగారు చేసిన ప్రకటననుబట్టి చూడగా, సాంఘికవివాదాన్ని పరిష్కరించే నిమిత్తం దేశాన్ని భౌగోళికంగా విభజించేటందుకు మొట్టమొదటసారి గాంధిజీ అంగీకరించారని, స్పష్టమవుతున్నది. కాని జిన్నాగారు ఏవిధమైన పరిష్కారానికి ఒడంబడే వైఖరిని చూపడంలేదు. గాంధి గత మార్చి మాసంలో ఉపవసించినప్పుడు, అటుతర్వాత గృహిణిని కోల్పోయి ఆయన సంతాపంలో వున్నప్పుడు జిన్నాగారు మాటమాత్రం అనకుండా వుండిపోయినారు. వైగా, సూచన లేవైనా వుంటే, అవి నేరుగా గాంధిగారివద్దనుండి తమకు చేరవలెనని పట్టుపట్టినారు. తాము బహిరంగంగా దానిని బలపఱచి ముందంజ వేయకుండానే, ముస్లిం లీగ్ వర్కింగ్ కమిటీ ఎదుట గాంధి-రాజాజీ సూచనలను పెడతానని డాబుసరిగా ప్రకటించారు. ఇదంతా రాజకీయ వర్గములలో కలవరం కలిగించింది.

హేతువాద సహితమైన ఏపరిష్కార మార్గాన్ని సూచించినా, దాన్ని త్రోసిరాజనడానికి జిన్నాగారికి ఏవో కొన్ని కారణములు వుండి వుండవలెగదా! మరి, గాంధి అనుమతి పొందిన రాజాజీ సూచనలలో ఏవిధంగా సవరింపు చేయవలెనని తమ అభిమతమో, దానిని తెలియజేయవచ్చునుగదా! కాని జిన్నాగారట్టిదని చేయరైరి!

రాజాజీ సూచనలు, ఇదివరకటివాటి కన్నింటికన్నా, (జిన్నా పక్షమునకు) చాల అనుకూలమైనవని అంటున్నారు. కాంగ్రెస్‌లోని ఇతర ముఖ్యులతో సంప్రదించకుండానే, ఈ సూచనలకు ఆశీస్సులు ఇవ్వడంలో గాంధిజీ సాహసం చేశారు.

గాంధిజీ అవలంబించిన ఈ వైఖరిని ఖండించేవారిలో శ్రీ సావర్కార్ గారు (హిందూమహాసభాధ్యక్షులు) తప్పక ప్రప్రథములు కాబోతారు.

సప్రూ - జయకర్

సప్రూగారికి గానీ, జయకర్ గారికి గానీ గాంధిజీ ఇంతవరకు కొత్తగా లేఖ వ్రాసినట్లు లేదు. ఈ మాసంలో ఎప్పుడో ఒకప్పుడు వారిద్దరు ఆయనను కలుసుకుంటారని అంటున్నారు. వారిద్దరు వైస్రాయి, ముస్లింలీగుల మనస్తత్వములను బాగా ఎరుగుదురు. అయితే, వీరి సంభాషణలు ఫలప్రదం కాగలవా? అన్నసంగతి వేరే విషయం. రాజకీయ ప్రతిష్ఠంభనను అంత మొందించడానికి గాంధిజీ హార్దిక ప్రయత్నం చేయలేదని అనడానికి మాత్రం వీలుండదు.

డాక్టర్ సుశీల నాయర్, డా. జీవరాజ్ మెహతాగారల సలహా ప్రకారం గాంధిజీ తు, చ, తప్పక వర్తిస్తున్నారు. చాలా దూరం హుషారుగా నడక సాగిస్తున్నారు. మర్దనం చేయించుకుంటున్నారు. ఔషధం కూడా సేవిస్తున్నారు. రక్తక్షీణత చాలవరకు తగ్గింది. సహజమైన సునిశిత చిత్తవృత్తిని తిరిగి గాంధిజీ పొంద గల్గినారు.

ఇక్కడ గాంధిజీ క్రమంగా ఆరోగ్యాన్ని కోలుకుంటున్నాడు. (రాజకీయంగా మాత్రం) బ్రిటిష్ ప్రభుత్వం, ముస్లింలీగులతో ఏం చేస్తామా? అని ఆయనకేమీ తోచడంలేదు. కాని ఆయన నిరాశ చెందరని కొందరింకా ఆశిస్తూ వున్నారు.

సర్ ఏ. రామస్వామి ముదలియారు

మద్రాసు, జూలై 9: సర్ ఏ. రామస్వామి ముదలియారుగారు నేటి సాయంత్రం మద్రాసుకు విచ్చేసినారు.

సి. ఆర్. జిన్నా ఉత్తర ప్రత్యుత్తరాల వివరం

పంచగనీ, జూలై 9: అస్సోసియేటెడ్ ప్రతినిధితో మాట్లాడుచు సి. రాజగోపాలాచారిగారిట్లు చెప్పిరి:

జిన్నాగారితో సాంఘికసమస్యను పరిష్కరించుకొనుటకై నేను కొంత కృషి చేసితిని.

నేను చేసిన కృషి ప్రయత్నముల వివరములను లోకానికి వెల్లడించదగిన తరుణ మిప్పుడు వచ్చింది. నేను ఏసమాధాన పద్ధతిని సూచించియున్నానో ఆ పద్ధతికి గాంధీజీ గత ఫిబ్రవరిమాసంలో నా తన అనుమతి నొసంగియున్నాడు. అన్ని రాజకీయపక్షములవారును నేను సూచించిన సమాధానమార్గము ఎంతవరకు ప్రశస్తమైనదో పరిశీలింపగోరుచున్నాను. ఈ పద్ధతిని జిన్నాగారు స్వయంగా మనస్ఫూర్తిగా ఆమోదించనియెడల, ముస్లింలీగు యెడుట వారు దానిని ప్రతిపాదించుట నిరుపయోగమే యగును. ముస్లింలీగు సభ్యులును, యీ సమస్యాపరిష్కారాభిలాషులందరును నేను సూచించెడి యీ సమాధానమార్గములను నిష్పాక్షికంగా దేశక్షేమ లక్ష్యంతో పరిశీలింపగోరుచున్నాను.

2 వ పేజీ చూడుడు

పత్రికా రచయితల సౌకర్యములు

పేపర్ కంట్రోల్ ఆర్డర్ నిరసన

అఖిలభారత పత్రికా సంపాదకుల సభలో తీర్మానాలు

రాంచి, జూలై 9: అఖిలభారత పత్రికా సంపాదకుల స్థాయిసంఘసభ నేడు 'సింగ్ అబ్జర్వర్' కార్యాలయంలో సమావేశమై ఈ క్రింది తీర్మానమును ఆమోదించింది. పత్రికా రచయితల స్థితిగతులను విచారించే నిమిత్తం అ. భా. ప. సంపాదకుల స్థాయి సంఘంచే నియమింపబడిన ఉపసంఘములో చర్చించేటందుకు ఇండియన్ ఈస్టర్న్ న్యూస్ పేపర్స్ సొసైటీ, దేశభాషా పత్రికల సంఘంవారు ఉపసంఘములను నియమించవలెనని కోరడమైనది.

పేపర్ కంట్రోల్ ఎకానమీ ఆర్డరును నిరసిస్తూ ఒక తీర్మానం చేయబడినది.

ఈ పర్యాయం స్థాయి సంఘ సభ పాట్నాలో జరగవలెనని బీహార్ జర్నలిస్టులు కోరినారు.

"సేమనల్ హెరాల్డ్" విషయం హరిజన్ పాత్రికేయుల సంఘటనలు శిథిలమై పోవడం చర్చించబడినది.

సర్. రాధాకృష్ణన్‌గారు

కాశీ, జూలై 9: హిందూ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలరు సర్. యస్. రాధాకృష్ణన్‌గారు సెలవులు ముగిసి, నేటి ఉదయం తిరిగి కాశికి విచ్చేశారు.

సింహళ రాజ్యాంగం బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి

దేశీయులనిరసన: కమిషన్‌పై ఆంక్ష విధింపు

కొలంబో, జులై 9: సింహళ రాజ్యాంగము విషయమై పరిశీలనార్థం బ్రిటిషు ప్రభుత్వంచే కమిషన్ నియామకంలో ఘోరమైన వాగ్దాన భంగం జరిగిందని సింహళ కాంగ్రెసుసభలో నేడొకతీర్మానం ఆమోదింపబడినది. ఈ సంవత్సరం దీనికి రానున్న కమిషన్‌తో సహకారంపై ఆంక్షను విధిస్తూ కాంగ్రెసు నిర్ణయించింది.

1943 లో బ్రిటిషు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. దాని లోని అంశములకు సరిపోగల ప్రణాళికను సింహళమంత్రిమండలి సిద్ధంచేస్తే, అది స్టేట్ కౌన్సిలు (సింహళశాసనసభ) సభ్యులలో నాల్గింట మూడువంతుల ఆమోదం పొందితే సరిపోతుంది. బ్రిటిషు ప్రభుత్వం నియమించే కమిషన్ ఆ ప్రణాళికను పరిశీలిస్తుంది.

కాని ఇప్పుడు రాజ్యాంగ సమస్యను అంతటినీ పునఃపరిశీలన చేసే నిమిత్తం, కమిషన్ నియామకమైనది. అందుచేత యిది ఘోరమైన వాగ్దానభంగంగా సింహళం కాంగ్రెసు పరిగణిస్తున్నది.

రాజ్యాంగ నిర్ణయంలో సింహళానికి స్వేచ్ఛను లేకుండాజేసి, పరాయి పరిపాలకులచేత నిర్మాణమయిన రాజ్యాంగాన్ని సింహళంపై నెట్టవలెనని బ్రిటిషు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కాంగ్రెసు వాదం. తక్షణం స్టేట్ కౌన్సిల్ రద్దయి, ఎన్నికలు జరగవలెనని కాంగ్రెసు సూచించింది.

మంత్రిమండలి అభిప్రాయం ఇంకా తెలియలేదు.

ఉఖ్రుల్ చుట్టూ పోరాటం

శత్రువు మరికొన్ని స్థలాలు వదిలివేశాడు

కాండి, జూలై 9: నేటి ఆగ్నేయ ఆసియా యుద్ధకార్యాలయ ప్రకటన యిలా చెలుపుతోంది:—

మణిపూరు కొండలు: ఇంఫాల్ ప్రదేశాన నిన్న యుద్ధచర్యలు జయప్రదంగా సాగెను. ఉఖ్రుల్ దక్షిణమునలో శత్రువుయొక్క అనేక స్థావరాలు ఆక్రమింపబడ్డాయి. మన సేనలు శత్రుశేషమును హతమారుస్తున్నయి. ఉఖ్రుల్ వాయవ్యాన శత్రువు పోద్బంగను, అక్కడికి అయిదుమైళ్లు దక్షిణంలో యున్న నాగటాన్ అను స్థలమును, వాయవ్య దిశలో నుండే ప్రేయాలెమో అను చోటును వదిలివేశాడు.

బిషన్‌పూరుప్రదేశమున మన సేనలు తమస్థావరాలను బలపరుచుకొంటున్నయి. ఒక సంఘర్షణ ఫలితంగా హతులైన 30 శత్రుసైనికులు లెక్కింపబడెను.

ఉత్తరబర్మాలో వైనాసేనలు మిట్కినా పట్టణంలోను చుట్టుపట్లను ముందంజ వేస్తున్నాయి. ఆపట్టణం ఉత్తరంగా ఒక శత్రుదాడిని అమెరికనులు తిరగగొట్టారు. మిట్కినా విమానాశ్రయంమీద జులై 7 వ తేదీని 8 శత్రు విమానాలు దెబ్బతీసెను గాని అత్యల్పనష్టం మాత్రమే కలుగజేయగల్గెను. మోగాంగు లోయలో కామెయింగ్, మోగాంగుల మధ్య పురోగమిస్తున్న చీనాసేనలు మోగాంగులో మన సేన లున్నచోటికి 10 మైళ్ల దూరంలో నున్నవి.

మిత్రవిమానాలు మాండలే సాగెయింగ్ మొనీవా ప్రాంతాలలోగల రైల్వేమార్గులను స్టేషన్లను రహదారులను బాంబు చేశాయి. మాండలేలో చెలరేగిన ఒక నుంట 70 మైళ్లమేరానికి కన్పించుచుండెను.

లిడా ఆక్రమణ

మింస్కు ఆవల రష్యన్ పురోగమనం

మాస్కో, జూలై 9: లిడా ఆక్రమింపబడినట్లు మార్షల్ స్టాలిన్ ప్రకటన తెలుపుతోంది. గ్రోడ్నాను రక్షిస్తూన్న శ్రేణిలో బలమైన ముఖ్యస్థావరాన్ని రష్యను ఆశ్వికదళాలు, కాల్బలాలు, టాంకులు చమత్కారమగు వ్యూహం పన్ని పట్టుకొన్నయి.

రష్యనులు నిన్నరాత్రి బ్రెస్టువిత్రోస్కును తీవ్రంగా బాంబుచేసి అనేక మంటలు లేపిరి.

కోప్రాంతంమీద రష్యనుల వత్తిడి మరింత హెచ్చెను. మధ్యరంగంలో బొరానోవిచీ మొలెడెక్నోలకు తూర్పుగా యున్న నెలరేగెను. లిడాపట్టణం మింస్కుకు 90 మైళ్ల పశ్చిమాన ఉంది. ఈ స్థలం రష్యనుల వశమైనందున విల్నానుండి దక్షిణంగా పోయే మరొక రైల్వేమార్గం ఛేదింపబడ్డదని అనవచ్చు.

నేటిరాత్రి సోవియటు ప్రకటన యిలా తెలిపెను: బాల్టిక్‌రంగపు సోవియటు దళాలు సోవియటు లిథేనియా లోని ఇంద్రమను స్పెన్సీయానీ ఆక్రమించినయి. ఇదిగాక విలేకాపోట్టాని అను స్థలాలు, యింకా 700 పైగా జనావాసములు వారు పట్టుకొన్నారు. విల్నా వీధులలో మన సేనలు యింకా పోరాడుతున్నాయి మింస్కుకు తూర్పుగా కత్తెరబోనులో చిక్కిన శత్రుదళాలను మనసేనలు హతమారుస్తున్నయి. అనేక శత్రుఖైదీలను ఒక శత్రు సేనానితో సహా మనవారు పట్టుకొన్నారు బాలీనో విని ప్రాంతాన మింస్కు తూర్పున మన సేనలు ముందంజ వేస్తున్నయి. (రాయిటరు.)

మిత్రదండయాత్ర సర్వసేనాని జనరలు ఐసెన్‌హోవర్. ఇంగ్లండులో జరిగిన మిత్రసేనానుల సమావేశానికి హాజరైన ఫ్రెంచిజాతీయవిముక్తి సంఘాధ్యక్షులు జనరలు డిగాల్‌ను స్వాగతమిస్తున్నాడు. ఐసెన్‌హోవరు ప్రక్కన బ్రిటిషుప్రధాని చర్చిలు ఉన్నాడు.

ప్రకటన

పూర్వానుభవము, తగు అర్హతలు గల టైపిస్టులు, సమస్తాలు, కాంపౌండరు కావలెను. దరఖాస్తులు వెంటనే దిగువ అడ్రసునకు పంపుకొనవచ్చును.

జనరల్ మానేజరు,
ది కె. సి. పి. లిమిటెడ్, పుయ్యూరు.

నర్సాపురం పంచాయితీబోర్డు

బస్సుస్టాండు, కార్టుస్టాండు 1941-45 సంవత్సరం ఫీజు వసూలు చేసుకొనే హక్కు, కంట్రాక్టరు రౌతుల రాఘవరావుగారు సకాలములో May, June నెలల కిస్తీలు కట్టనందునను, రిజిష్టరు అగ్రిమెంటు యివ్వనందునను 30-6-44 తేదీ మధ్యాహ్నము నుండి సదరు హక్కు కంట్రాక్టు రద్దుపరచి Hand over చేసికొని Resale వలన కలిగిన నష్టము, బాకీయున్న కిస్తీలు, ఖర్చులు, కోర్టుఖర్చులు రౌతుల రాఘవరావుగారివద్ద నుండి రాబట్టుకొనేపద్ధతిని సదరు బస్సు కార్టుస్టాండ్లు ఫీజు 15-7-1944 తేదీనుండి 31-3-1945 తేదీవరకు వసూలుచేసికొను హక్కు ది 12-7-1944 తేదీని మధ్యాహ్నం 2 గంటలకు నర్సాపురం పంచాయితీబోర్డు ఆఫీసుయెదుట బహిరంగముగ Executive Officer గారిచల్లగాని, వారిచే అధికారము పొందిన మరియొకరిచేతగాని వేలము జరిపించబడును. పాటషరతులు ఆఫీసులో చూపబడును.

Panchayat Board Office, Narsapur. } K. E. Vidyasagar, B A., B.Ed., Executive Officer.

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచరు
ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్ డిక్షను.
ఒ. సి. నెం. 129 ఆఫ్ 1944.
1913 వ సం॥పు ఇండియన్ కంపెనీల ఆక్టు VII, ఆంధ్ర ఆయుర్వేదిక్ ఫార్మసీ లిమిటెడ్, మద్రాసు విషయమున.

పిటిషనరు, దరఖాస్తుదారు:—శ్రీ శ్రీ శ్రీ కృష్ణ చంద్ర గజపతి నారాయణదేవ, పర్లాకిమిడి మహారాజా.

పైన తెల్పిన కంపెనీ కోర్టువారిచే మూసివేయబడవలసినదనియు లేదా వారి అజమాయిషీ క్రింద మూసివేయవలసినదనియు ఈ కంపెనీయొక్క పూర్తిగా చెల్లించిన షేరుహోల్డరులలో ఒకరగు పైన తెల్పిన దరఖాస్తుదారు ది 15-5-1944 న మద్రాసు హైకోర్టువారికి పిటిషను దాఖలు చేసియున్నాడు. అపిటిషను ది 27-7-1944 న విచారణ జరుగునట్లుగా డైరెక్టుచేయబడినది. పైన తెల్పిన చట్టముక్రింద పై కంపెనీని మూసివేయుటకు అభ్యంతరమున్న కంపెనీ క్రెడిటరు, లేదా కంట్రిబ్యూటరు ఎవరైనను విచారణ సమయమున స్వయముగా గాని కౌన్సెలు ద్వారా గాని హాజరు కావలెను. కంపెనీ క్రెడిటరుకు గాని కంట్రిబ్యూటరుకు గాని పిటిషను కాపీ కావలసియున్న, అందుకు గాను చెల్లింపవలసిన చార్జి చెల్లించినచో ఈ క్రింది సంతకముదారు ఇవ్వగలరు.

యల్. యస్. వీరరాఘవ అయ్యర్,
పిటిషనరు తరపు అడ్వకేటు.

కౌండరు

ఇండియా ప్రభుత్వము — సప్లయి శాఖ
కంట్రోలర్ ఆఫ్ సప్లయిస్ ఆఫీసు,
సౌత్ ఇండియా సర్కిలు, మద్రాసు.

సప్లయి శాఖవద్దనున్న అధికమైనట్టియు, పాతబడిపోయినట్టియు స్టోరుల వేలము — వేలం వేయువారి నియామకము.

మూడుసంవత్సరముల వ్యవధికి, అనగా ది 1-1-1945 నుంచి 31-12-1947 వరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్ పోజల్స్ (న్యూ ఢిల్లీ) యొక్క రీజనల్ రిప్రజెంటేటివుగా ఈ క్రింది సంతకముదారు అప్పుడప్పుడు అమ్మవలసినదిగా తెల్పెడి ఇండియా ప్రభుత్వపు స్టోర్లను, ఇతర స్టోర్లను బహిరంగపు వేలములు వేయుటకుగాను దీర్ఘకాలముగా అనుభవము గలిగిన వేలముదార్ల వద్దనుంచి టెండరులు కోరబడుచున్నవి. కావలసిన టెండరుఫారములు రు 10 లు మాత్రము చెల్లించి ఈ ఆఫీసునుంచి బడయగలరు. అమ్మకములు జరుపవలసిన ప్రదేశముల పట్టికను గూడ టెండరు ఫారముతో బడయవచ్చును. టెండరుఫారములకు దరఖాస్తులు ది 30-7-1944 నగాని ఆలోపుగాని ఈ ఆఫీసుకు చేరవలెను.

సి. ఎ. సుందరయ్యర్,
కంట్రోలర్ ఆఫ్ సప్లయిస్, సౌత్ ఇండియా సర్కిల్, ఎస్ప్లనేడ్, మద్రాసు.

పారిజాతగంధితైలం
నరాలపుండు, మేహవాతము, పిప్పళ్లు, ఒళ్ళరోగములు, శీఘ్రపాతము మొదలగునవాటిని బాధించుచుండు రోగములకు. 20 మి॥ బిళ్ళ రు. 1-12-0 ఎం. ఆర్. 9
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేవి, నెల్లూరుజిల్లా,
మద్రాసు బ్రాంచి:—7, సీనుమొదలియారు, జార్జిటౌన్,
పెద్దిటు లాకీస్ ఎదురుగ.

గంటల పంచాంగం

తారణ సం॥ ఆషాఢ బ॥ షష్ఠి
1944 సం॥ జూలై 11 మంగళవారం
మం॥ ప రా 10-2 పూ॥ భా ప 2-30 వర్జ్యం రా 11-28 మొ 12-58 కు.
బ॥ సప్తమి జూలై 12 బుధవారం
బు॥ ప సా 7-36 ఉ॥ భా ప 12-49 వర్జ్యం రా 12-8 మొ 1-38 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ ఆషాఢ బ॥ షష్ఠి
మంగళవారము

జిన్నాసాహెబ్ జవాబు

భారత స్వాతంత్ర్యముపట్లను, రాజ్యాంగప్రతిష్ఠంభనానివారణ పట్లను జిన్నాగారి వైఖరి, దేశాభిమానలేశమైనను గల ప్రతి భారతీయునకును కొన్నివత్సరములుగ విస్మయమును గల్గించుటయె గాక, చాలమంది కిటీవల నిరాశనుగూడ గలిగించినది. ఇంతవరకును అన్నదమ్ములవలె అన్యోన్యభావముతో నున్న భారతప్రజాబాహుళ్యమున జిన్నాగారువిజృంభింపజేయుచున్న హిందూ-మహమ్మదీయ వివాదములును, ఏ రుభయులును భిన్నజాతులవారనియు, ఏకజాతీయుత అనునది ఏమాత్రము లేదనియు జిన్నాగారిటీవల ప్రారంభించిన నూతన సిద్ధాంతమును, భారతదేశమును హిందూ మహమ్మదీయ రాజ్యములుగ విభజించితుత్తునియలు చేయవలె నని సాగించుచున్న పాకిస్థాన్ ఆందోళనయు, జిన్నాగారి సదుద్దేశముల గురించి చాలమందికి సంశయముల గల్గించినవి. అయినను భారత మహమ్మదీయులకు ప్రత్యేక స్వహక్కుల సాధించు సంఘాభిమానముచే జిన్నాగారిటులవ్యవహరించుచుండ వచ్చునని భావించిన వారు మహమ్మదీయులలో కొందరు లేక్కపెట్టలేదు. కాని జిన్నాగారి సదుద్దేశముల గురించి, మహమ్మదీయులలో ఏకొలదిమంది కైన ఇంకను భ్రమలున్నచో నేడు ప్రకటింపబడిన జిన్నా-రాజగోపాలాచారి లేఖల వలన, నవివృద్ధిగ తొలగిపోవలసియున్నది.

భారతదేశవిభజన కాంగ్రెసునకును మహాత్మునికినిగూడ ఏమాత్ర మిష్టము లేదను విషయము నిజమే. వారా విషయమున ఏమాత్రము దారికి ముంచలేదు. అయినను, ఏప్రాంతపు ప్రజలుగాని తాము సంయుక్త భారత ప్రభుత్వముక్రింద చేరుట కిష్టపడనిచో, వారు విడిపోవచ్చు నని గాంధీజీ మొదటినుండియు దెలుపుచునే యుండెను. కాంగ్రెసుగూడ ఈ స్వయంనిర్ణయ సూత్రమును 1942 ఆగస్టు తీర్మానమునందా మోదించి యున్నది. అయినను జిన్నాగారు, కాంగ్రెసు పైనింకను దుష్ప్రచారమును సాగించుచు హిందూ మహమ్మదీయవిభేదముల మరింత యధికమొనర్చుచునే యుండిరి. ఇవి యంతయు నెంత కల్పితమైనదో, మహమ్మదీయ నాంఛకములను అంగీకరించి బలపరచుటకు గాంధీజీ ఎంత సంసిద్ధముగ నుండెనో రాజగోపాలాచారిగారు, జిన్నాగారికి దెలియజేసిన సమాధాన సూచనల వలన వెల్లడిగాగలదు. లీగు కోరుచున్నటుల, భారతదేశపు వాయవ్య భాగమునను, ఈశాన్య భాగమునను, మహమ్మదీయులత్యధిక సంఖ్యాకులుగ నున్న ప్రాంతములను నిర్ణయించి, సంయుక్త భారత రాజ్యాంగమున చేయుటకు గాని, విడిపోయి ప్రత్యేక రాజ్యాంగము నేర్పరుచుటకు గాని అచటి ప్రజలకు సంపూర్ణమగు అధికారము నంగీకరించెద నని ఈ సూచనలలో గాంధిజీ స్పష్టముగ తెలియజేసెను. అనగా ఆ ప్రాంతమునందు అత్యధిక సంఖ్యాకులు మహమ్మదీయులగుటచే, నిజముగ వారు పాకిస్థాన్ నెలకొల్పుకొనగోరుచో, దానికి ఎదురుచెప్పి వారుండరు. దీనివలన మహమ్మదీయులు తమకు కోరదగిన దంతయు లభించినది. మహమ్మదీయ ప్రజాభిష్టసిద్ధియే నిజముగ తన యుద్దేశమైనచో, జిన్నాగారింకను అత్యుత్సాహముతో నంగీకరింపవలసినది. ఈ ప్రణాళికను గూడ నిరాకరించుటవలన, జిన్నాగారికి సమాధానోద్దేశ మేమాత్రము లేదని స్పష్టపడుట లేదా?

తాము ప్రణాళికను ఆమోదించలేదనియూ, నిరాకరించనూ లేదనియూ జిన్నాగారు తమ జాబునందు విచిత్రమగు వాదన నవలంబింపజూచిరి. కాని అంతకు ముందు రాజగోపాలాచారితో స్వయముగ సంభాషణయందు మాత్రము తన ప్రాతికూల్యతను మరుగుపరుపలేదు. జిన్నాగారు ముస్లిముల కందరకు ఏకైక నాయకుడ ననియు, ముస్లిముల కందరకు "లీగు" ఏకైక సంస్థ యనియు ప్రకటించుకొనుచుండుట ఎల్ల రెరింగినదే. ముస్లిములతో నెవరయిన రాయబాములు జరుపగోరు నెడల తనతోనే సాగింపవలె నని గూడ జిన్నాగారు పట్టుపట్టిన నిదర్శనములుగూడ తక్కువగా దు. ముస్లిం లీగు కార్యవర్గము జిన్నాగారి సృష్టి అను విషయము నెరుగనివారుండరు. అట్టిచో జిన్నాగారి ఒడంబడికను తాము ఆమోదింపకుండ, ముఖావముగ కార్యవర్గముయెదుట నుంచెద ననుట కంటె హాస్యాస్పద ముండదు. దీనికిని, స్పష్టమగు నిరాకరణకును ఏ విధమగు భేదమును లేదు.

ఈ సూచనలు స్వయముగ గాంధీజీనుండి రావలెనని జిన్నాగారి వాదమునందు గూడ అర్థము లేదు. రాజగోపాలాచారిగారు ఈ సూచనలు గాంధీయొక్క పరిపూర్ణామోదముండె నని స్పష్టముగ వెల్లడించెను. రాజగోపాలాచారిగారిద్వారా వచ్చినపుడు ఆమోదార్హములు గాని సూచనలు గాంధీజీవద్ద నుండి వచ్చినంత మాత్రమున ఆమోదార్హములగునా? పోనీ గాంధిజీయే సూచనల సంపుట కంగీకరించునను కొనుడు. అపుడైనను వానిని ఆమోదించెదనని జిన్నాగారు దెలుపుట లేదు. అపుడా సూచనలను తన కార్యవర్గము యెదుట నుంచుట!

హిందూ మహమ్మదీయ సఖ్యతకు గావింపబడుచున్న ప్రతి ప్రయత్నమును, ఈ విధముగ భగ్నపరచుచుండుటవలన, జిన్నాగారు భారత స్వాతంత్ర్యమును బహిరంగముగ నెటులప్రతిఘటించుచుండెనో వేరుగ చెప్పనక్కరలేదు. దీని వలన, నష్టపడుచున్నదొక్క హిందువులే గాదు. వారితో బాటు భారత మహమ్మదీయులు గూడ స్వాతంత్ర్యాపకాశముల గోల్పోవుచున్నారు. జిన్నాగారీ విధముగనే ఇంకను అడ్డగించుచుండుచో, మరికొన్ని దశాబ్దములవరకు హిందువులును, మహమ్మదీయులును గూడ, పారతంత్ర్య పాశములబడి మ్రగ్గుచుండక తప్పదు. ఇట్టిస్థితిలో జిన్నాబు అహారాములనంటి తీవ్ర మహమ్మదీయ మతాభిమానులు గూడ, జిన్నాగారిని భారతస్వాతంత్ర్య నిరోధన కుపయోగించుకొనబడుచున్న "బ్రిటిషు ఏజెంటు"గ పరిగణించుట యందాశ్చర్యమే మున్నది.

సి. ఆర్. లేఖలు

1-వ పేజీ తరువాయి

ఈ విషయ వివరములను లోకానికి వెల్లడించుటకు నేను గాంధీజీయొక్క అనుమతిని గైకొనియున్నాను. మేము ఉభయులము ఏ విధమైన షరతు బేరాలు లేకుండానే యీ విషయంలో ఏకీభవించాము. కనుక, యీ సాంఘిక సమస్యాపరిష్కారమునకు నేనిష్టపడు సూచించెడి సాధన మార్గమునేను, గాంధిజీ జాయింటుగా నిర్ణయించిన సాధనోపాయముగా గ్రహింపగోరెదను.

ఈ విషయములో ఎవరైనా ఉత్తరాలు వ్రాయదలచినట్లయితే ఆ ఉత్తరములను నా పేరనే వ్రాయవలెను. గత కొలది దినములలో నేను గాంధీజీ దేహస్థితి గమనించాను ఆయన ఇంకా చాలా బలహీనంగా ఉన్నారు. అయినప్పటికీ, ఆయన శక్తికి మించి శ్రమపడుచునే యున్నారు. ఆయనకు మనము వీలైనంత వరకు శ్రమ తగ్గించవలసియున్నది. నేను ఆయనతో దీర్ఘకాలమే పంచేసియనకు ఆయాసము కలుగజేయలేదు. ఆయనయోగ్యేనన్నతనతో ఉండవలసినదని నిర్బంధించారు. మాకు ఉభయులకు పరస్పర సమావేశము చాలా ప్రియతమంగా ఉండడం వల్లనే కొంతకాలం గడిపినాము.

జిన్నాకు రాజాజీ లేఖ

ఢిల్లీ 8-4-44 ప్రియమైన జిన్నాగారికి,

1943 సం॥ మార్చినెలలో నేను గాంధీజీతో, చర్చించి నిర్ణయించిన సమాధాన పద్ధతి నొకదానిని యిచ్చుట విపరీస్తున్నాను. మా పద్ధతికి గాంధీజీ పూర్తిగా అంగీకరించెను. ఈపద్ధతి అందరికి అంగీకారయోగ్యమైనదని మిమ్ములను నేను ఒప్పించగల్గితే, అప్పుడు యీ సమాధానపద్ధతిని గాంధీజీ కూడా ఆమోదించుచున్నాడని మీకు తెలియజేయవచ్చునని గాంధీజీ నాకు అధికారమొసంగెను. గాంధీజీని ప్రభుత్వము వారింకను నిర్బంధించియుండుటవల్ల ఆయన మీతో సమాధానపద్ధతులనుగూర్చి చర్చించుటకు అవకాశము లేకుండాపోయింది. అందువల్ల ఆయన తరపున నేనీ విషయములను మీకు వ్రాయుచున్నాను. కనుక ప్రస్తుత మేర్పడియున్న వ్యవహారపు చిక్కులన్నియు తొలగిపోగలవని ఆశించుచున్నాను. సమాధానమేర్పడవలెనని నేను అత్యంతాసక్తితో ఆవేదనజెందుచున్నానన్నవిషయం మీకు తెలిసియే యున్నది. నేను సూచించెడి షరతు పద్ధతులను గాంధీజీ ఆమోదించినందుకు నేను ఆనందభరితుడనైతిని. కనుక, మీరుకూడా యీ షరతు పద్ధతులను గూర్చి శ్రద్ధగా ఆలోచించవలెననియు, దేశములో నానాటికి అధ్వాన్నమైన పరిస్థితులను కల్పించుచున్న యీ వివాదమును తుదముట్టించవలెననియు మీకు విన్నవించుకొనుచున్నాను.

ఇట్లు మీ విశ్వసనీయుడు,
(సం) సి. రాజగోపాలాచారి.

[రాజాజీగారు సూచించిన సమాధాన షరతు పద్ధతులు నిన్నటిపత్రికలో ప్రచురింపబడెను.]

రెండవ లేఖ

ఢిల్లీ, జూలై 17.

ప్రియమైన జిన్నాగారికి:—

ఢిల్లీలో మనము సమావేశమైనప్పుడు నేను సూచించిన షరతు పద్ధతులను లిఖితంగా మీకు వ్రాసియిచ్చి యున్నాను. వానిని మీరు శ్రద్ధగా చదివి మనము చేసియున్నారని తలంచెదను. ఈ షరతు పద్ధతులను మీరు ఆమోదించకపోవుటవల్ల నాకు చాలా ఆశాభంగము కలిగింది. కాని మీరు తిరిగి సంగతి సందర్భములను బాగా పునఃపరిశీలన చేయగోరుచున్నారు. నేను సూచించిన షరతు పద్ధతులు తృప్తికరమైన సమాధానమార్గముగా నుండగల వనియే నిశ్చయంగా నమ్ముచున్నాను. కాబట్టి మీరు ఆషరతులను మరొకమారు బాగా పరిశీలించి సంగతి వినగోరుచున్నాను.

ఇట్లు,
మీ విశ్వసనీయుడు,
(సం.) సి. రాజగోపాలాచారి.

జిన్నాగారికి తంతివార్త

పూనా సం॥ 30-6-1944 తేదీ క్వాయిదీ అజాం జిన్నాగారికి- శ్రీనగరులో అతిథిభవనం.

ఏప్రిలు 17వ తేదీని మీకు నేను ఉత్తరం వ్రాసితిని. ఏప్రిలు 8 వ తేదీని మీతో నేను స్వయంగా మాట్లాడిన విషయముల గూర్చి వ్రాసితిని కాని, నాలేఖకు మీ జవాబు రాలేదు. నేనిప్పుడు గాంధీజీని కలసికొన్నాను. నేను మీకు నివేదించిన షరతు పద్ధతులను గాంధీజీ హర్షించుచునే యున్నాడు. నేను మీకు సూచించిన షరతు నియమములనున్నూ, మీరు వానిని నిరాకరించిన విషయమునున్నూ లోకానికి వెల్లడి చేయగోరుచున్నాను. ఈ తంతివార్తను మీకు గాంధీజీ అనుమతితోనే పంపియున్నాను. కనుక, యీ పరిస్థితిలో, మీ నిరాకరణము విషయమై మీరు మరొకసారి ఆలోచించుకోవలెనని మనవిచేస్తున్నాను.

(సం) సి. రాజగోపాలాచారి,
ఢిల్కుష్, పంచగని.

జిన్నాగారి జవాబు తంతివార్త

శ్రీనగరునుంచి 2-7-44 తేదీ - రాజగోపాలాచారిగారికి ఢిల్కుష్ పంచగని —

మీరు సూచించిన షరతు నిర్ణయములను మీరు ప్రచురింపగోరుచున్నారు మీ షరతు నిర్ణయములను నేను నిరాకరించితినని మీరు పల్కుట అక్రమము, ఆశ్చర్యకరము. మీరు సూచించిన షరతు నిర్ణయములను ముస్లింలీగు కార్యవర్గము వారియెదుట నివేదింపగోరితిని. కాని, అందుకు మీరు యిష్టపడలేదు. అందువల్ల అటుతర్వాత దాని విషయమై నేనేమియు చర్చ జరుపలేదు. ఈ షరతు పద్ధతులను అంగీకరించే బాధ్యతగాని, నిరాకరించే బాధ్యతగాని నేను వహింపదలచుకోలేదు నేటికిన్నీ నేను అదేధోరణిలో ఉన్నాను. గాంధీజీ స్వయంగా తన షరతు సూచనలను నాకు అందజేసినప్పటికీ నేను వానిని ముస్లింలీగు కార్యవర్గము యెదుటనే దాఖలు చేయదలచి యున్నాను.

జిన్నాకు తిరిగి రాజాజీ తంతివార్త

పంచగనినుంచి 4-7-44 తే. క్వయిదీ అజాం జిన్నాగారికి, శ్రీనగరులో- అతిథిగృహం.

మీ తంతివార్తకు కృతజ్ఞతావందనములు. నా షరతు సూచనలను మీముట్టుకు మీరు నిరాకరించినట్లుగా భావించినేనెంత పరితపించానో 17-4-44 తే. నేను మీకు వ్రాసిన లేఖవల్ల విశదమగుచునే యున్నది. మీతంతివార్త సూచించినట్లుగా, మీరు నాషరతు సూచనలను నిరాకరించినయెడల నేను చాలా ఆనందిస్తాను. ఈ విషయసూచనలను మీకు నివేదించుటలో గాంధీజీ ప్రజల ప్రతినిధిగా వ్యవహరించుటలేదు లేదా ప్రత్యేకాధికారమును పొంది వ్యవహరించుటలేదు. అయినప్పటికీ నాసూచనలను ఆయన అంగీకరించినారు. ఈషరతు సూచనపద్ధతిని అనుసరించవలెనని నాకు గాంధీజీ అధికారమొసంగెను. ఇప్పుడుకూడా నాకిగీ ఆయన సమ్మతిని తిరిగి నొక్కి వక్కాణిస్తున్నారు. నాషరతు సూచనలను మీరు ఆమోదించుటకు సమకొడుచున్నారు. కాని, ముస్లింలీగు కార్యవర్గము యెదుట నివేదించెదమని అనుచున్నారు. మీరు దాని ఆమోదించని పక్షములో, అవిధంగా ముస్లింలీగు వర్కింగుకమిటీకి నివేదించినందువల్ల ప్రయోజనం ఉండదు.

(సం) సి. రాజగోపాలాచారి,
ఢిల్కుష్ - పంచగని.

జిన్నాగారి జవాబు తంతివార్త

శ్రీనగరునుంచి 5-7-44 తేదీ
పంచగనికి 8-7-44 తేదీ చేరినది.

రాజగోపాలాచారిగారికి ఢిల్కుష్, పంచగని.

జూలై 2వ తేదీని నేను యిచ్చిన తంతివార్తకు మించి ఏమీ చెప్పజాలనందుకు చింతించుచున్నాను.

(సం.) జిన్నా,

జిన్నాగారికి రాజాజీ
ఆఖరు తంతివార్త

పంచగనినుంచి 8-7-44 తేదీ జిన్నాగారికి, శ్రీనగరులో అతిథిగృహం.

5 తేదీని మీరు యిచ్చిన తంతివార్త నేడు మాకు అందినది. దీనితో మన అంతరంగిక రాయబారములు సమాప్తమగుచున్నవి. ఇక ప్రజలకు విషయమును వెల్లడిచేయవలసిన ఆగత్యమేర్పడుచున్నది. కనుక, ఈ నెల 5 తేదీని మీరు యిచ్చిన తంతివార్తతో సహా యింతవరకు మీకు మాకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములను ప్రకటించుచున్నాను.

(సం) రాజగోపాలాచారి.

మహాత్ముని ఆరోగ్యం

డా॥ బి. సి. రాయి ప్రకటన

అహమదాబాదు, జూలై 9: నిష్ఠూరపోవుచున్న డాక్టరు బి. సి. రాయిగారిని యునైటెడ్ ప్రెస్ ప్రతినిధి సందర్శించి మహాత్ముని ఆరోగ్యంగూర్చి ప్రశ్నించగా, గాంధిగారి ఆరోగ్యం గూర్చి యెప్పటికప్పుడు లేక రిపోర్టులు వచ్చుచున్నవనియు, వారి ఆరోగ్యస్థితి తృప్తికరంగనున్నదనియు, త్వరలో తాను మరల గాంధిగారిని చూచుటకు వసతియుండదని యు చెప్పిరి.

రెండవ రంగం

(1-వ పేజీ తరువాయి)

కేన్ ప్రాధాన్యం

కేన్, పారిస్ నగరాలమధ్య దూరం 120 మైళ్లు. ఓడ్నా నదిబడ్డపై కేన్ పట్టణానికి దక్షిణపడమర యూపిల్ చట్టతోటలు వున్నవి. పట్టణాన్నీ, సముద్రాన్నీ కలుపుతూ పెద్ద కాల్వవున్నది. చిన్నచిన్న పడవలు నిల్వడానికి వీలుగా కేనులో లేవున్నది.

జలాంతర్ద్రయోగం

కేన్ ప్రాంగణంలో వున్న రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: ఓడ్నా నది ముఖద్వారానికి ఉత్తరంగా వున్న లాకులను తెరచి జర్మనులు - జలాంతర్ద్రాన్ని ప్రయోగించారు.

అమెరికను ఫ్యాక్టరీలలో తయారవుతున్న టాంకులు, ఫిరంగులు, ఇతర యుద్ధపరికరాలు ఇక త్వరలోనే థెర్బోర్గ్ రేవుద్వారా నార్మండీ యుద్ధానికి విపరీతంగా దిగుమతి అవుతవి. కొత్త కొత్త ఆయుధాలను మాంట్‌గొమెరీ సేనలు యిక ఉపయోగిస్తారన్నమాట.

టూర్స్ ప్రాంతంలోని శత్రువంతెనలపై భారీబాంబర్లు దాడులు జరిపినవి సీన్ నది ముఖద్వారంవద్ద మిత్రగ్రీన్ కోటలు శనివారం ఉదయం శత్రుబోట్లతో తలపడినవి. రెండు శత్రుబోట్లు దెబ్బతిన్నవి. ఒకటి దగ్ధమైపోయింది.

థెర్బోర్గ్‌లో విచారణలు జరుపుచున్న ఫ్రెంచి మిలిటరీ విచారణసంఘం ఇద్దరు జర్మను ఏజెంట్లకు యావజ్జీవ శిక్ష విధించినది. విషయసేకరణకై వీరు రహస్యంగా మిత్రశ్రేణులలోకి వచ్చారట.

వంతెనలు ఇంకా మిత్రవశం కాలేదు

కేన్‌నగర మధ్యభాగం మిత్రవశమైనప్పటికీ, ఫాబోర్గ్‌డీ వాసిల్లికిపోయే వంతెనలు మాత్రం ఇంకా మిత్రసేనల చేతికిందికి రాలేదు. రాత్రిపూట చాలా మంది జర్మనులు ఓడ్నా నదిదాటి ఫాబోర్గ్‌బర్గికి గాపడాటికి వీగాయున్నదని సుప్రీమ్ కార్యాలయంనుంచి రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు. కేన్‌కు దక్షిణంగా మిత్రసేనలు ఓడాన్ నదిని రెండుచోటలనా దాటగలిగినవి. వెర్యాన్ తిరిగి వశపడింది. కస్టెకోట్‌లోని జర్మనులు పలాయనం వరడానికి ఒకే ఒక వంతెన మిగిలివున్నది.

లాహాయేకు దక్షిణంగా జర్మనులు తీవ్రమైన ఎదురుదాడులు సాగిస్తున్నారు. మాంట్ కాస్ట్రీ అరణ్యంలో అధికభాగం జర్మనులకు తిరిగి వశపడి వుండవచ్చు సెయింటెనీ జర్మనుల అధీనంలోనేవున్నది. కర్టిస్ విమానాశ్రయం బ్రిటిషువారి వశమైంది

చాలామంది మరణం

(1-వ పేజీ తరువాయి)

పాస్‌డీకలే ప్రాంతంలోవున్న రెక్కల బాంబుల స్థానాలు నూటిపై అమెరికన్ విమానాలు శనివారంనాడు దాడులుజరిపి నాశనం చేసినవి.

ఫ్లోయెస్టీపై దాడి

మిత్రవిమానాలు ఆదివారంనాడు రుమేనియాలోని పెట్రోలియంమల ప్రాంతమైన ప్లోయెస్టీపట్టణంపై దాడి జరిపినవని ఆల్జీర్స్ రేడియో ప్రకటన.

మారిసన్ ప్రకటన

రెక్కల బాంబులకు విరుగుడుగా బ్రిటిషు ప్రభుత్వం తయారుచేసిన పారక్షణ విధానం గడియారం మాదిరి సక్రమంగా సాగిపోతున్నదని చేసియ శాఖామంత్రి హెర్బర్ట్ మారిసన్ ప్రకటించాడు.

జర్మనీ సరిహద్దుకు 60 మైళ్లలో రష్యన్ సేనలు

మాస్కో, జూలయి 10: జర్మనీ సరిహద్దుకు 60 మైళ్లలో యిప్పుడు ఎర్రసైన్యంపోరాడుచున్నదనిన్నీ, బాగా దెబ్బతిటూఉన్న హిట్లరు సేనలు దెబ్బలు కాచుకోటానికి తొందరగా ఈపనంపారిస్తున్నాయని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. కేన్‌కు దక్షిణంగా మిత్రసేనలు ఓడాన్ నదిని రెండుచెళలనా దాటగలిగినవి. వెర్యాన్ తిరిగి వశపడింది. కస్టెకోట్‌లోని జర్మనులు పలాయనం వరడానికి ఒకే ఒక వంతెన మిగిలివున్నది.

లాహాయేకు దక్షిణంగా జర్మనులు తీవ్రమైన ఎదురుదాడులు సాగిస్తున్నారు. మాంట్ కాస్ట్రీ అరణ్యంలో అధికభాగం జర్మనులకు తిరిగి వశపడి వుండవచ్చు సెయింటెనీ జర్మనుల అధీనంలోనేవున్నది. కర్టిస్ విమానాశ్రయం బ్రిటిషువారి వశమైంది

చాలామంది మరణం

(1-వ పేజీ తరువాయి)

పాస్‌డీకలే ప్రాంతంలోవున్న రెక్కల బాంబుల స్థానాలు నూటిపై అమెరికన్ విమానాలు శనివారంనాడు దాడులుజరిపి నాశనం చేసినవి.

ఫ్లోయెస్టీపై దాడి

మిత్రవిమానాలు ఆదివారంనాడు రుమేనియాలోని పెట్రోలియంమల ప్రాంతమైన ప్లోయెస్టీపట్టణంపై దాడి జరిపినవని ఆల్జీర్స్ రేడియో ప్రకటన.

మారిసన్ ప్రకటన

రెక్కల బాంబులకు విరుగుడుగా బ్రిటిషు ప్రభుత్వం తయారుచేసిన పారక్షణ విధానం గడియారం మాదిరి సక్రమంగా సాగిపోతున్నదని చేసియ శాఖామంత్రి హెర్బర్ట్ మారిసన్ ప్రకటించాడు.

ఇ. ఎం. గానుగారు 4 వ అడ్వైజరు

రామమూర్తిగారి పరిపాలనా శాఖలు ప్రీస్ట్లీగారు నిర్వహింతురు

మదరాసు, జూలై 10: శ్రీ కొంతి రామమూర్తిగారు, గవర్నరుగారి 3 వ అడ్వైజరు 15 వ తేదీన చార్జీ యిచ్చి, ఫిస్లీలో ఆహారవిచారణ సంఘసభ్యులుగ నుండెదరు.

ఇ. ఎం. గానుగారు, రెవెన్యూ బోర్డు సభ్యులు 4 వ అడ్వైజరుగ నియమింపబడిరి. జి. డబ్ల్యు. ప్రీస్ట్లీగారు 3 వ అడ్వైజరుగనుండి, రామమూర్తిగారు యిపుడు నిర్వహించుచున్న శాఖల పరిపాలన నిర్వహింతురు. ప్రీస్ట్లీగారి పరిపాలనా శాఖలు గానుగారి కొసంగబడును.

రెవెన్యూ బోర్డులో నున్న మిగిలిన నల్గురు సభ్యులు 5 వ సభ్యుని పరిపాలనా శాఖలను పంచుకొందురు. క్రొత్త సభ్యుని నియమించరు.

క్రొత్త సర్జను జనరలు

మదరాసు, జూలై 10: కర్నలు హ్యూజెను గారు, సివిలు ఆస్పత్రుల ఇనస్పెక్టరు జనరలు, సరిహద్దు రాష్ట్రంనుండి మదరాసు సర్జను జనరలుగా నియమింపబడిరి. వారు ఈ నెల మధ్యలో చార్జి పుచ్చుకొందురు.

నేత పరిశ్రమ విచారణ సంఘం

మదరాసు, జూలై 10: యుద్ధానంతరం నేత పరిశ్రమాభివృద్ధి అవకాశములు యంత్ర సామగ్రి అవసరముల గూర్చి విచారింప ఒక సంఘమును ప్రభుత్వంవారు నియమించిరి. అందు స్పెషలు డెవలపుమెంటు ఆఫీసరు (ఎస్. ఐ కృష్ణస్వామి) అధ్యక్షులుగ, రాష్ట్రీయ టెక్స్‌టైలు కమిషనరు, ఆర్. కె. కందస్వామి (కోయంబతూరు) ఎం. పోనప్ప (యమ్మిగనూరు, బల్లారి) సభ్యులుగ నుందురు. ప్రతిసభకు అవసరమయిన నల్గురు అధికారేతర సభ్యులను నియమించి అహ్వానింప అధ్యక్షునకు అధికారమొసంగబడెను.

మద్రాసు హైకోర్టు

చెన్నపురి, జూలై 10: వేసవి సెలవల అనంతరం మద్రాసు హైకోర్టు ఇవాళ తెరిచారు.

కొత్త అడ్వకేట్ జనరలు

శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు సర్ అల్లాడిగారి దగ్గరనుంచి అడ్వకేట్ జనరల్ చార్జి తీసుకున్నారు.

కొత్త అడ్వొకేటు

హెచ్. టి. నారాయణస్వామిగారు నేడు మద్రాసు హైకోర్టు అడ్వొకేటుగా చేర్చుకోబడ్డారు.

జనరలు ఆస్పత్రిలో టిఫానీసు

మదరాసు జనరలు ఆస్పత్రిలో యీ మధ్య అపరేషనులయిన రోగులకు ఆర్గరుకు టిఫానీసు (తిమ్మిరివాతం) వచ్చి నల్గురు చనిపోయి యిద్దరు నయమయిరి. వెంటనే అపరేషనులు రెండురోజులు నిలిపివేసి యీరోగం కనుగొంటున్నారు. తరువాత మరల అపరేషనులు ప్రారంభించిరి. ఇపుడు మామూలుగానే అపరేషనులు సాగుచున్నవి.

పటేల్ సోదరులకు శిక్ష ఖాయం

కంట్రోలుధరలు మించిబట్టలు అమ్మారని పటేల్ సోదరులకు చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు మూడునెలల శిక్ష వేశారు. న్యా॥ హోపెల్‌గారు అప్పీలుపై శిక్షను ఇవాళ ఖాయం చేశారు.

శ్రీ బులుసు సాంబమూర్తిగారు

శ్రీ బులుసు సాంబమూర్తిగారు నిన్నను చెన్నపురి వచ్చిరి.

శ్రీ కొమ్ముర్రాఘవయ్య విడుదల

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘకార్యనిర్వాహక సభ్యులును, ఆంధ్రమహాసభ

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును. వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

Godrej Vatni

గోద్రెజ్ వత్ని బ్రాండ్

(మాస్టర్ భూమియొక్క)

టాయిలెట్ సబ్బులు

మిక్కిలి సరసమైన ఐకీపు. విశ్వ చివరి తునరవరకు మనోహరకరము గాను, సువాసనగాను నిలిచియుండును. (అంధులనైజుగూడ కొరయును.)

అది సాటిలేని విలువగల స్వదేశీ సబ్బు.

గోద్రెజ్ సోప్స్, లిమిటెడ్- మద్రాసు (164, డ్రాడ్వే); కోయంబత్తూరు (3, ఫాడస్ట్రీట్).

గనోక్నోల్ అన్నిచోట్ల దొరకును

అన్నిరకాలను అద్భుతముగ తగ్గించును.

ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

గాంధిజీ వద్దకు రాయబారం

ఆంధ్రరాష్ట్ర యువజన విద్యార్థి కాంగ్రెసుల ప్రతినిధివర్గం

పూనా, జూలై 8: ఆంధ్రరాష్ట్ర మండలి ప్రస్తుత ఆర్థిక, రాజకీయ పరిస్థితులను గాంధీజీకి నివేదించి కర్తవ్యమును నిర్ణయించుకొనుటకు ఆంధ్రరాష్ట్ర యువజన విద్యార్థి కాంగ్రెసుల ప్రతినిధివర్గము, వల్లభనేని కాశీ విశ్వనాథంగారి నాయకత్వాన బయలుదేరి నేడు పూనా చేరినది. ప్రతినిధివర్గములో ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు నాయకుడు మైనేని రామకోటయ్యగారు, రామకుమారవర్మగారు, వి. యల్. సుందరరావుగారు, యస్. బాలకోటయ్యగారు, వి. వెంకటేశ్వరరావుగారు ఉన్నారు. వీరు ప్రస్తుతము పూనా ఆంధ్ర విద్యార్థి సంఘానికి అతిథులుగానున్నారు. రేపు పంచగని వెళ్లెదరు.

ఆంధ్ర యూనివర్సిటి సవరణ బిల్లు

జయపూరు మహారాజుగారికి ఎక్కువ అధికారాలు

మద్రాసు, జూలై 4: ఆంధ్ర విశ్వకళాపరిషత్తు సెనెటుసభకు ఇద్దరు సభ్యులను నామినేటు చేయునట్లుగా శ్రీ జయపూరు మహారాజుగారికి ఎక్కువ అధికారమిస్తూ ఆంధ్రవిశ్వ విద్యాలయ చట్టానికి ప్రభుత్వం వారొక సవరణ బిల్లును హైకోర్టు సెంటు జార్జిగెజెటులో ప్రకటించారు. సదరు సవరణ బిల్లుయొక్క ఉద్దేశము లీక్రింది విధంగా ప్రకటించబడినవి:

జయపూరు మహారాజాసాహెబ్ గారు ఆంధ్ర విశ్వకళా పరిషత్తుకు ఏటేటా లక్ష రూప్యములవిరాళమిస్తూవుండటంచేత 1925 ఆంధ్ర యూనివర్సిటి చట్టాన్ననుసరించి ఆంధ్ర యూనివర్సిటి సెనెటుకు ఒక్క సభ్యునిమాత్రం నామినేటు చేయటానికి మహారాజావారికి అధికారంకద్దు. విశ్వకళాపరిషత్తు పోషకవర్గం అందరికిలోకి శ్రీ జయపురం మహారాజు గారు అగ్రగణ్యులైనందున విశ్వకళాపరిషత్తుయొక్క పరిపాలనా నిర్వహణంలో మహారాజుగారికి ఎక్కువపాలు వుండదగునని ఆంధ్రా సెనెటు సభ నిర్ణయించి తదనుగుణ్యంగా మహారాజుగారు సెనెటుసభకు ఇద్దరు సభ్యులను నామినేటుచేసే అధికారం వుండవలెననీ, మరిన్ని మహారాజుగారి శిఫార్సులపై ఛాన్సలరు ఇద్దరుసభ్యులను సిండికేటుకు నామినేటు చెయ్యవలెననీ ఈ కడపటి యిద్దరిలో ఒకరు ఆర్థిక సంఘానికి నామినేటు చేయబడవలెననీ శిఫార్సు చేసింది. సెనెటుసభవారి శిఫార్సులను ప్రభుత్వం వారామోదించారు. ఈబిలు సెనెటుసభవారి శిఫార్సుల నమలుజరుపగల దుల కేర్పాటైనది.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దను డి)

చిత్తూరు, జూలై 4: కస్తూరిబాయిగాంధి నిధి వసూలుకై చిత్తూరుజిల్లా సంఘము వారి సలహాప్రకారము చిత్తూరునగరము నందు 2000 వేల రూపాయిలను వసూలు చేయుటకు, చిత్తూరుపట్టణకమిటి, మొన్నటి దినము కాంగ్రెసు కట్టడనునందు సమావేశమై సభలో నేర్పాటు కాబడినది.

తిరుపతి, జూలై 5: ఈ దినము తిరుపతి పురపాలకసంఘ అవసర సమావేశము జరిగింది. అందులో తిరుపతి మునిసిపల్ పాఠశాలలలోని బాలబాలికలసంఖ్య అధికముగా నుండుటవలన తగు సిబ్బందిని స్థిరపరచుటకు తీర్మానించిరి.

హిందూపురము, జూలై 5: నిన్నటిరోజు మదరాసు రాష్ట్ర సహకార సంఘముల జాయింటు రిజిస్ట్రారుగారను శ్రీ జె. సి. రెయాను ఎం. ఎ., గారు అనంతపురం జిల్లా సహకార సంఘముల డెప్యూటీ రిజిస్ట్రారుగారైన ఎ. శృంగారిరాజు బి. ఎ., గారితో కలిసి ఇన్స్పెక్షనిచ్చేసిరి. హిందూపురము తాలూకా లేపాక్షి గ్రామములో నుండు మిలీసు పర్చేసు సొసైటీని జాయింటు రిజిస్ట్రారుగారు తనిఖీ చేసిరి.

అనంతపురం, జూలై 4:— "ప్రాజెక్టులను నిర్మించవలెను." "కంట్రోలు ధరలకు ఇనుము సప్లయి చేయవలెను." "పెరుగులను రిపేరుచేయించవలెను." "కాంగ్రెసు నాయకులను వదలవలెను." అనే నినాదాలతో పల్లెలనుండి వచ్చిన నూర్లకొలది రైతులు మొన్నటిరోజు ఊరంతా తిరిగి బ్యాకు వీధులగన్న మైదానంలో సమావేశమైరి. జిల్లా రైతుసంఘ పక్షమున బహిరంగసభ ఏర్పరుచబడెను. సభకు సుమారు రెండు వేల మంది చేరియుండిరి. శ్రీ జె. సి. నాగిరెడ్డిగారు అధ్యక్షత వహించిరి.

చేనేత పారిశ్రామికులు

పీధులవెంట అమ్మకానికి ఆటంకం

నిమ్మకూరు, జూలై 8: చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారిట్లు తెలియపర్చుచున్నారు:

"పీధుల వెంట, సంతలవెంట తిరిగి చేనేత వస్త్రము లమ్ముకొనుచుండువారు సర్వ సాధారణముగా చదువురాని చేనేత పారిశ్రామికులై యుండి, 1944 మద్రాసు క్లాత్ డీలర్సు కంట్రోలు ఆర్డరు ప్రకారము లెక్కలు వగైరా వ్రాయజాలరు. కాబట్టి అట్టివారిని (హాకర్సు) కంట్రోలు ఆర్డరు నుండి మినహాయించవలసినదిగా రాష్ట్ర సంఘమువారు రాష్ట్రీయ టెక్స్టయిల్ కమీషనరుగారిని కోరగా, వారికి మినహాయింపు యిచ్చుటకు వీలుపడదని టెక్స్టయిల్ కమీషనరుగారు తెలియపర్చిరి.

లోకనాథంగారికి పుత్ర వియోగం

చీరాల జర్నలిస్టు మరణం

చీరాల, జూలై 6: చీరాల వాస్తవ్యులు శ్రీయుత 'సంఘోద్ధారక' రావుల లోకనాథం పంతులుగారి పుత్రుడు (30 సం॥) రావుల సత్యనాథంగారు టైఫాయిడ్ జ్వరపీడితులై నిన్న స్వర్గస్థులైరని తెలుపుటకు చాలా విచారముగయున్నది. కీ॥ శే॥ సత్యనాథంగారు చీరాల పత్రికా రచయితల సంఘసభ్యులలో నొకరు. సంఘాధ్యక్షులు శ్రీయుత రావుల దేవేంద్రనాథం పంతులుగారి సోదరుడు. వీరి మరణమునకు చాలా నుండిబంధుమిత్రులు విచారించుచున్నారు. వీరి తండ్రిగారగు శ్రీయుత లోకనాథం పంతులు గారికి (గుంటూరుజిల్లా గ్రామోద్యోగుల సంఘాధ్యక్షులు) పలువురు పరామర్శలను దెల్పిరి. కీ॥ శే॥ సత్యనాథంగారి మరణమునకు విచారము దెల్పుచూ, వారి కుటుంబమునకు సానుభూతిని దెల్లడించుచు, చీరాల పత్రికా రచయితల సంఘం వారు చింతలపాటి వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను సమావేశమైన ప్రత్యేక సమావేశములో నేటిఉదయం తీర్మానములు గావించిరి.

శ్రీ కమ్ముల సుబ్బయ్యగారు పెరోలుమీద విడుదలచేయబడిరి

ఏలూరు, జూలై 5: తంజావూరు జైలులో డెటెన్యూగాయున్న శ్రీ కమ్ముల సుబ్బయ్యగారు 15 రోజులు పెరోలుమీద విడుదల చేయబడి ఏలూరువచ్చిరి. స్వ. వి.

షెడ్యూల్డు తరగతులకు విద్యార్థి వేతనములు

న్యూఢిల్లీ, జూలై 5: పెట్రిక్యులేషను ప్యాసయిన తరువాత శాస్త్ర సాంకేతిక విద్య నభ్యసింప గోరు షెడ్యూల్డు తరగతి విద్యార్థులకు విద్యార్థి వేతనము లిచ్చు స్కీము నొకదానిని ఇండియా ప్రభుత్వమువారు మంజూరుచేసి యున్నారు. ఈ విద్యార్థి వేతనములకుగాను ప్రతి సంవత్సరము మొత్తము 8 లక్షల రూపాయలు ఖర్చు పెట్టెదరు. ఈ స్కీము వెంటనే అమలులోనికివచ్చును. ఈ సంవత్సరము భారతదేశములో చదువువారికిమాత్రమే విద్యార్థి వేతనము లిస్తారు. రాబోవు సంవత్సరము విదేశములలో విద్య నభ్యసించువారికి విద్యార్థి వేతనము లిచ్చెదరు వీనికి విద్యాశాఖాధికారుల ద్వారా దరఖాస్తులు పెట్టుకొనవలెను అని ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు. అ ప్రె.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 10:

వేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుకోస్టా గిడ్డంగులు) క్రొత్తరకం పెషికపప్పు డిటో ఆపిమపెం 73-0-0 73 8 0 వేరు పిసిగిన పెం (ఇంగ్లీషు కాండి 5[illegible] పౌను గలది) [illegible] చెక్కురకం స్టాండర్డు ఎక్సుపెల్లర్ పేల్స్ టాక్సుతోపాటు 171/ - 172 [illegible] 38 పౌనుగుండబ్బా 1 కి 18-12-9 కొబ్బరికాయలు (ఏలోను రకం) 1100 కి 130-0-0 150-0-0; రెండో రకం కొబ్బరిచెరి 95-0-0 105-0-0; అముపపూ (మిల్ కిలెవరి) ఎక్సు. పెద్దపర్ ఇంగ్లీషు కాండి 510 పౌనుగుండ 11 వ రకం 204-0-0

పత్తికర: కాన్పూరు 46-0 9- 49-2-9

బంగారు, వెండి: పవరను 1 కి (చిలరధర) 52 0-0 పెట్లాబంగారు తులం 76 0-0 వీపువెండి తులం 100 కి (రెడి) 136 0-0 తులంవెండి 1 కి 1 6 3.

పేల్స్ టాక్సు, ప్రత్యేకం.

మదరాసు నూలుధరలు: మధురము ఖర్చులు.

నెం. 40 కాపుచేపు	10 పౌ॥ కు.	20-0-0
నెం. 40 పోనుగుండర	..	20-0-0
నెం. 80 ఇండియ రకాలు	..	25-8-0

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, జూలై 10:

పెండి హాజరు	134-12-0
,, సెటిల్మెంటు వాయిదా	131-4-0
బంగారు హాజరు	75-4-0
,, సెటిల్మెంటు వాయిదా	75-0-0
సరకు	51-8-0

నేటి ప్రత్తిధర

జూలై ,, రు.	401-0-0
సెప్టెంబరు	419-8-0

ఫోర్టు డైమండ్ పర్సన్స్

చెన్నిస్ వజ్రములు

ఉన్నతమైన తయారింపు.

యిన్వెంటర్స్:
చెన్నై రాధాకృష్ణన్ & కంపెనీ,
పెద్దబజారు, తిరుచినాపల్లి.

రాజా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రాజాస్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని బరులను పెంచును.

వెల్లింగ్టన్
సా॥ 6-30 రా॥ 9-30

గరుడ గర్వ భంగము

"లివరైన్స్"
పిల్లల కడుపులో బల్లవ్రాసిక

వేజీ 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

భరతఖండ మంతయు సంచరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను యోగులను సేవించి జ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీ భాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారిది రచించినారు. దళసరికాగితాలు. కాలికో బైండు. రు. 6-0-0 ముందే పంపి రైలుట్టేషన్ పేరు తెలుపువారికి ఖర్చులు మేమే భరించి పుస్తక మంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి, అని వ్రాసేది.

మొగలులకాలంలో ప్రజలు ప్రయాణములకు

ఇనుపకడ్డీలు అమర్చిన చక్రములతో గరగరమని నడచు బండ్లలో ప్రయాణము చేయుటకు విసిగిపేసారేవారు.

కాని యిపుడో

స్వస్తికా బ్రాండ్ బండ్ల టైర్లు

టోంగా టైరు

మీకు అట్టి భయము తొలగించి మీ బండి సముద్రపు అలలుమాదిరి మెత్తగా నడచునట్లు చేసినవి.

THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.

డిస్ట్రిబ్యూటర్సు:
బసంత్ గోకేల్ అండ్ కో
గాంధినగర్, బెంగుళూరు సిటీ.

Kirloskar సెంట్రిఫ్యూగల్ పంపులు

శ్రేష్ఠమైన సామానులతో ఆధునికమగు యింజనీరింగ్, డిజైను ప్రకారము తయారు చేయబడినది.

- ఫ్రెడ్ సక్షన్ పంపులు
- హారిజంటల్ స్ప్లిట్ కేసు (సింగిల్ మరియు టు స్టేజి పంపులు)
- మలినము అడ్డపడని పంపులు



కెపాసిటి 10 జి. పి. ఎం. నుండి 2000 జి. పి. ఎం. వరకు

కీర్ సోల్యూషన్కు, నేతమిల్లులలో యితరపనులకు కావలసిన అన్ని ప్రత్యేకమగు క్యాస్టు ఐరన్ పంపులను తయారుచేయుదుము.

KIRLOSKAR BROTHERS, LTD.,.....KIRLOSKARVADI.

కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్., కిర్లాస్కర్ వాడి.



జీవితమనే పందెంలో—స్కూలు రోజులలో వలే—బహుమతులు ఎల్లప్పుడు—ఎవరి బలమైతే కృంగదో వారికే పోవును. కాబట్టి మీ కుటుంబములో అందరి బలమును బాగుండునట్లు చూడవలెను. డాల్డాతో సరియైన ఆహారమును తయారుచేసి వారికి యివ్వండి. డాల్డా విటమినులతో కూడి ప్రకృతి సిద్ధముగా బలము నివ్వగల ఆహారపదార్థములను మీ కొసగ కలదు. అది కృంగిపోనటువంటి బలమును, చెడనటువంటి మంచి ఆరోగ్యము నిచ్చుటలో తోడ్పడును.

డాల్డా పాకశాస్త్రమను పుస్తకము మీ దగ్గర వుంచుకొనుట అవశ్యకము (ఇంగ్లీషులో అచ్చు చేయబడినది). 150 వివిధ రకములైన ఇండియన్ తినుబండారములు తయారుచేయు పద్ధతులలో కూడినది. వుపయోగకరమైన విషయములందు గలవు. 4 అణాల బిళ్లలు Dept. A7 P.O. Box 353, Bombay కు పంపుడు.

DALDA VANASPATI

విటమిన్లతోనిండిన డాల్డా బలమునకు

అందరు శాకములతో కూనదని గ్యారంటీ—సీల్లు వేయడిలన టిన్నులలోనే అమ్మబడును 1, 2, 5, 10 పౌండ్లు

HVM. A7-193-40 TL. HINDUSTAN VANASPATI MANUFACTURING CO., LTD.

11-7-44 Telegram Address:— "COVE MARK" ఫ్యాక్టరీ:— తిరుచినాపల్లి.

పావురంమార్కు వజ్రములు



నాణ్యమైన వస్తువు: సరసమైన ధర.

కోరినవారికి క్యాటలాగు ఉచితము.

జి. బాలకృష్ణనాయుడు అండ్ కో.,

మరాపు వ్యాపారము,

బిగ్ బజారు, :: తిరుచినాపల్లి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

రైలుమీద సరుకుల బుకింగు

రైలుమీద సరుకులు పంపదలచినవారు సరుకులను రైలు కాకేజీలలో చేర్చుటకు ముందు ఆ సరకుల రవాణామీద ఎట్టి నిబంధనలు గాని అమలులో నుండిన వేమో స్టేషనుమాష్టరును విచారించవలెను.

2. వాగన్లు వాగన్లుగ సరకులను పంపదలచినవారు ప్రతి స్టేషనుదగ్గ ఉంచబడియుండు ప్రయారిటీ రిజిస్టరులో తమ అభిప్రాయములను నమోదుచేయవలెను. రిజిస్ట్రేషను చేసుకొనినవారికి ముందు చేసుకొనినవారికి ముందుగ, పక్షపాతము వాగన్లు ఏర్పరచబడును. అయితే వాగన్ల స్థితినిబట్టి ముందు చేరవేయవలసిన కొన్ని తరగతుల సరకులకు గాక తక్కినవాటికి ఇది వర్తించును.

3. స్టేషనులలో ప్రయారిటీ రిజిస్టర్లు పరిశీలన చేయవచ్చును. పక్షపాతము చూపబడుచు చూపవలసినదిగా కోరగూడదు. తమ సరకులు ముందు పంపునట్లు చెప్పినందుకు రైల్వే ఉద్యోగులకు ఎట్టి మొత్తము గాని చెల్లించవద్దని సరకులు పంపువారిని ప్రత్యేకముగా కోరుచున్నాము.

4. సాధారణముగా రైల్వే రసీదుమీద చూపబడు ఛార్జీలు మాత్రమే చెల్లించవలెను. వార్ఫేజి మొదలగు అదనపు ఛార్జీలు చెల్లింపకోరినపుడు అందుకు ప్రత్యేకపు రసీదు తీసికొనవలెను. ఈ సందర్భమున ప్రజలసహకారము ఎక్కువగా కోరబడుచున్నది.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

వ్యాపారస్థులకు, వాగన్లసప్లయి, ఆసప్లయి ఎట్లు కంట్రోలు చేయబడియున్నది.

వ్యాపారప్రజలకు తెలియుటకుగాను ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేవారు వర్తకులకు, వ్యాపారస్థులకు ఖాళీవాగన్లను అల్లాటుచేసెడి విధానమును తెలియజేయుచున్నారు.

2. స్టేషన్లవద్ద ముందు జరుగవలసిన విధానము:—

అన్నిస్టేషన్లలోను ఒక ప్రయారిటీ వాగన్ సప్లయి రిజిస్టరు ఉంచబడును. అందులో వర్తకులు తమకు కావలసిన వాగన్ల వివరములు నమోదుచేయవలెను. ఈ రిజిస్టరు ఎప్పుడైనను తనిఖీ చేయవచ్చును. ఇందువలన వర్తకులు, మున్ముందు పోవలసిన కొన్ని తరగతుల సరుకులు ముందు పోవలసినట్లు సర్టిఫికెటు గలిగిన సరుకులును ముందు పంపుటను, లేదా అప్పుడప్పు డేర్పరచు బుక్కింగు నిబంధనలవలన అల్లాటుచేయకపోవుటను మినహా, వాగన్లు వరుసప్రకారము ఏర్పరచుచుండినదియు లేనిదియు తమకు తామే తెలిసికొనవచ్చును.

3. జిల్లాఆఫీసులు చేయుపని.

దినమున కొకమారు స్టేషన్ మాస్టర్లందరును సరుకులు నింపుటకు కావలసిన వాగన్ల వివరములు, నింపవలసిన సరకుల వివరములు రిపోర్టుచేసెదరు. సరకులు నింపుటకు చేతిలో సిద్ధముగానున్న వాగన్లసంఖ్యకూడ ప్రతిదినమును జిల్లాఆఫీసర్లకు తెలియజేయబడుచుండును. ఈ భోగట్టా డిస్ట్రిక్టు ట్రాన్స్‌పోర్టేషను ఆఫీసుకు వచ్చినతరువాత ఆ జిల్లాకు కావలసినవాటి వివరములను పోగుజేసి క్రోడీకరించి, కావలసిన వాగన్లు, లభ్యముగానున్న వాగన్లు విచారించి, ఈక్రింద తెల్పిన వివరములనుకూడ గమనించి ఖాళీవాగనులకు ఆర్డరు లివ్వబడును.

(a) ముందు పోవలసిన ప్రయారిటీ సర్టిఫికెట్లు కలిగిన సరుకులు.

(b) హెడ్డాఫీసుచే ప్రత్యేకముగా ముందు పోవలసిన (స్పెషల్ ప్రయారిటీ) ఆర్డరు కలిగిన సరుకులు.

(c) సరుకుల ప్రయారిటీ లిస్టులో నమోదుచేయబడియుండిన సరకుల స్థితి.

(d) సరకులు ఎటువైపు పంపవలసినది.

(e) సరకుల తుది గమ్యస్థానము.

4. హెడ్డాఫీసు కంట్రోలు.

అన్నిజిల్లాలయందలి వాగన్లస్థితిని హెడ్డాఫీసుకు ప్రతిదినము తెలియజేయబడును. అవసరమునబట్టి ప్రతిజిల్లామీదను వాగన్ల హెచ్చుతగ్గులను సరిచేయుటకు తగు చర్య తీసికొనబడుచుండును.

5. వాగన్లకుగాను చేయబడిన ఏర్పాటు.

ఒకొకప్పుడు జంక్షన్లలో ఇతర రైల్వేలు కొంత నియమితమగు వాగన్లసంఖ్యను మాత్రమే తాము తీసికొనుటయు కలదు. ఇట్టిసందర్భములలో హెడ్డాఫీసు ప్రతిజిల్లాకును, అక్కడి సరకు ఒత్తిడికి దామాయిషాగా ఒక కోటాను హెడ్డాఫీసు ఏర్పరచును. కొన్ని జంక్షనులు, స్టేషనులు మొదలగుచోట్లలో సరకు ఎక్కించుకొనుటకుకూడ ఒక్కొక్కప్పుడు కోటాలు ఏర్పరచవలసివచ్చును. ప్రతి జిల్లాయును తనకు ఏర్పరచిన పరిమితిని తెలిసికొనిన పిమ్మట ప్రతిస్టేషనుకును, సరకుల దింపుటకును, ఎక్కించుకొనుటకును ఆ స్టేషనుకు సాధారణముగాగల అవకాశమునుబట్టి, పైన తెల్పినమాదిరిని వాగన్ల నేర్పాటు చేయును.

6. స్టేషన్లలో ఏర్పాటు.

జిల్లాఆఫీసు స్టేషన్లకు వాగన్ల నెట్లు ఏర్పరచునదియు పైన 3-వ పేరాలో చూపబడినది. తన స్టేషను అల్లాటు మొంటు చేసినతర్వాత స్టేషనుమాష్టరు ప్రయారిటీ సర్టిఫికెట్లు, ప్రయారిటీ ఆర్డర్లుకల సరకులకు వాగన్ల నేర్పరచిన తరువాత మిగిలిన వాగన్లను ఎవరిసరకులు నిబంధనలులేని సరకుల తరగతులక్రిందికి వచ్చునో అట్టివర్తకులకు పైన 2-వ పేరాలో తెల్పిన వాగన్ ప్రయారిటీ రిజిస్టరులో నమోదుచేయబడిన స్థానముల ప్రకారము మిగిలిన వాగన్లను పంచును. అయితే, కొన్నిమార్గములమీదగాని, కొన్నిరకముల సరకులమీదగాని ఏవైన నిబంధన లేర్పరచియుండినచో అట్టి నిబంధనలకు విరుద్ధముగా వాగన్లు ఏర్పరుపబడవు. కాబట్టి ఆవాగను నిబంధనలులేని సరకులుగలవారిలో నమోదుచేయబడిన వరుసను ఆతరువాత వారికి ఇవ్వబడును. ఇట్లు దిగబడిపోయినవారు రిజిస్టరులో తమస్థానము నిలుపుకొనియేయుందురు. పరిశిష్టపు లవకాశ మిచ్చినపుడు ప్రయారిటీ సర్టిఫికెట్టు, ప్రయారిటీ ఆర్డర్లు కలిగిన సరకులు తప్ప తక్కినవాటిలో తరువాత వచ్చిన దరఖాస్తు లన్నిటికన్న ముందు స్థానము కలిగియుందురు.

7. వాగన్లసప్లయిని పై అధికారులు నిరంతరము అవిరామముగ కంట్రోలు చేయుచుండుటచేత ఈవిషయమున స్టేషనుమాష్టరుల స్వంత విచక్షణ ఉపయోగించగల అవకాశములేదని తెలియగలదు.

గాంధిజీ

పంచగని పురపాలక సంఘ సన్మానం

పంచగని, జూలై 8:— గాంధిమహాత్ముడు పంచగనిలో వుండగా, పంచగని పురపాలకసంఘం తిరిగి గాంధిజీకి సన్మాన పత్రం సమర్పించలేదని పంచగని పురపాలకసంఘంవారు తీర్మానించుకొన్నట్లు యూనైటెడ్‌ప్రెస్ విలేఖరికి తెలిసినది. ఐతే, ఈ సన్మానం ఎప్పుడు జరగవలసిందీ నిర్ణయం కాలేదు. అంతేగాక, గాంధి మహాత్ముడు ప్రస్తుతం బహిరంగంగా వుంటున్నాడు కాబట్టి ఈ సన్మానాన్ని అంగీకరిస్తాడో లేడో, అంగీకరించేట్లయితే ఎప్పుడు అంగీకరిస్తాడో ఇంకా నిశ్చయం కాలేదు.

పంచగని మ్యునిసిపల్ సంఘానికి చెందిన హరిజన కౌన్సిలరులు గాంధిమహాత్ముని వద్దకు రాయబారంవెళ్లి, తమనిరసనల విషయములోనూ, ఇతర సుఖాధారముల విషయములో గల కష్టసుఖాలను గురించి విన్నవించుకొంటారట.

'ఐరోపియన్లు కండ్లు తెరిచారు!'

ఒక దక్షిణాఫ్రికాపత్రిక వ్యాఖ్య

జొహాన్స్‌బర్గ్, జూలై 7: తమ మధ్యగల 200,000 భారతీయులు రాష్ట్ర ఆర్థిక జీవనాన్ని వశపరచుకోగలరని సెటిల్ ఐరోపియన్లు ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నారని 'ట్రాన్స్‌వాల్' భారతవిమర్శకుపై వ్యాఖ్యానిస్తున్నది. జనరల్ స్మట్స్ హయాంలో శ్వేతజాతీయులలో కార్మిక వర్గవాదము, అతివాద మనస్తత్వము వ్యాపిస్తున్నవనీ, సహనం పేరిట, నాగరకతను నిర్మూలించే దుష్టతంత్రములు వ్యాప్తిలోకి వస్తున్నవనీ ఈ ప్రమాదాన్ని అరికట్టడానికై దక్షిణాఫ్రికా జాతి అంతా ఏకం కావలెననీ ఆ పత్రిక హెచ్చరిక జేస్తున్నది.

కొత్త యుగోస్లావు మంత్రివర్గం

లండన్, జూలై 7: డా॥ సుబాసిక్ ప్రధానిగానంటూ 6 గురు మంత్రులతో ఒక మంత్రివర్గం యీరాత్రి యుగోస్లావియాలో స్థాపింపబడునని తెలుస్తున్నది. రూటరు.

జపాన్‌దీవి యుద్ధం:

వాషింగటను, జూలై 8: గురువారము తెల్లవారుజామున జపానుదీవిలో జపాను సేనలు తెగించి జరిపిన ఎదురుదాడిని అమెరికనులు తిప్పివేశారని అడ్మిరల్ నిమిట్జ్ కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది. 1500 మంది జపాను సైనికులు హతులైనారు. టానుపాంగ్ పట్టణ పొలిమేర్లవరకు తోసుకువచ్చిన జపానుసైనికులను అమెరికనులు తిప్పివేశారు. జపానుకు దక్షిణముగా మారుమైళ్లలో వున్న టినియాను దీవి తీరంలోని శత్రు రక్షణ స్థానాలపై కాల్పులు జరిగినవి. జపానులోని కమాకాశ్రయం కూడా మిత్రదాడికి గురి అయింది.

స్థానిక వార్తలు

సర్ మహమ్మద్ ఉస్మాన్

చెన్నపురి, జూలై 9:— సర్ మహమ్మద్ ఉస్మాన్ గారు ఢిల్లీ నుంచి మద్రాసు వచ్చారు.

మలబారులో రేషనింగు

మలబారు జిల్లా అంకటను సెప్టెంబరులో బియ్యం రేషనింగు ప్రారంభించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. ప్రతి ఒకరికి 3/4 పౌనల బియ్యం యిత్తురు. (మదరాసులో 1 పౌనబియ్యం యిస్తున్నారు)

రైల్వేగుమాస్తా లొంగిపోవుట

యం. సూర్యనారాయణరావునాయుడు (యం. యస్. యం. రైల్వేగుమాస్తా జీతాల ఆఫీసు గుమాస్తా) పోలీసు కమిషనరు ఆఫీసులో వచ్చి లొంగిపోయాడు గత మూడేండ్లుగా రూ 86,000 అతడు దుర్వినియోగం చేశాడని ఆరోపణ.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

హెడుమాస్టరులు, భూస్వాములు, దేశభాషల నిమోజక వర్గములనుండి సెనేటు ఎన్నికకు నామినేషను పత్రములు జులయి 22 తేదీ సాయంకాలం 4 గంటల లోగా తమ చేరాలని రిజిస్ట్రారుగారు ప్రకటించుచున్నారు

మదరాసు రేడియో

జూలై 11 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 శంకరి త్యాగరాజా. మ॥ 1-40; 2-30 రికార్డులు. సా॥ 4-30 ఫ్లిల్లలకై తెలుగులోప్రసారం. 5-30; రా॥ 10-0 కే. రత్నాంబాళ్. 6-40 జంత్రవిద్యోపన్యాసం. 7-10 సూనా ఇరాని. 7-45 విజ్ఞానవీధులు (తెలుగుప్రసంగం) 8-0 యస్. వి. వార్తాసారథి.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులోవార్తలు. సా॥ 7-0 సూనాయిరాని. 7-10 గ్రామీయులకై తెలుగులోప్రసారం. రా॥ 9-20 వి. యస్. సీతారామమూర్తి.

దేశభాషాపత్రికల భవిష్యత్తు

దేవదాస్ గాంధిగారి ప్రసంగం

సింధుపత్రికా రచయితల సభ

కరాచీ, జూలై 9: కరాచీలో నేడు జరిగినదు సింధుదేశపైన సింధు పత్రికా రచయితల మహాసభకు అధ్యక్షతవహించిన దేవదాసుగాంధీగారు తమ అధ్యక్షోపన్యాసములో యీ క్రింది విషయములను చెప్పిరి:—

పత్రికాస్వాతంత్ర్యమును అరికట్టుటకై ప్రభుత్వములు చేసిన ప్రయత్నములను ప్రతిఘటించుటలో మనము కొంతవరకు విజయము పొందగలిగితిమి. మన మందరమును ఏకముఖముగా ఎదిరింపుల్లుటలనే యీ విజయమును సాధింపగల్గితిమి మనము యీ ఉద్యమములో ఎంత మెలకువగా ఉన్నప్పటికీ చాలదు. అనేక చిక్కుసమస్యలు అనుదినమూ బయలుదేరుతున్నవి. అ. భా. పత్రికా సంపాదక సభాధ్యక్షుడు అతి మెలకువగా వ్యవహరించుటం వల్లనే ఇవి పరిష్కారమగుచున్నవి. పత్రికా సంపాదకసంఘమనకును, ప్రభుత్వానికిని 1941 సం॥లో ఢిల్లీలో జరిగిన ఒడంబడికయే మన కిప్పుడు ప్రమాణము. ఈ ఒడంబడిక చిరకాలం అమలులో వుండాలి అది ఇప్పుడు సరిగ్గా అమలు జరుపబడుటలేదు. కొన్నిరాష్ట్రప్రభుత్వాలు ఈ ప్రమాణపత్రాన్ని అనుసరించడానికి వెనుకాడుచున్నవి ముఖ్యంగా పంజాబు ప్రభుత్వం చాలా నిరంకుశంగా వుంది. పత్రికాసంపాదకులు ప్రవక్తి లేకుండా ప్రవర్తిస్తుంది. కొన్నిరాష్ట్రాలీ విధంగా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నవని కేంద్ర ప్రభుత్వంవారికి మన సంఘంవారు తరచు చెబుతూ వచ్చారు. ప్రయోజనం లేకపోయింది. రాష్ట్ర ప్రభుత్వాలు స్వతంత్రంగా వ్యవహరించుటకు అధికారం కలిగియున్నవని వారి సమాధానం. అది తృప్తికరమైనది కాదు. హితవాద, నాగపూర్ టైమ్సు పత్రికల విషయాల్లో ప్రాసిక్యూషన్లు జరుపబడినయి పత్రికా సంపాదకులను యుక్తాయుక్త విచక్షణ లేకుండా అరెస్టు చేశారు. పత్రికల్లో ఏదైనా దూష్యమైంది ప్రకటింపబడిన ఎడల అందుకు పత్రికా సంపాదకుడే బాధ్యుడని గ్రహించాలి తప్ప తరుల ప్రమేయం పభుత్వానికి పనిలేదు. ప్రచురణకర్తనుగాని ముద్రాపకునిగాని ప్రత్యేక పరిస్థితులలో తప్ప బాధ్యుల చెయ్యరాదు.

వార్తలపంపిన విలేఖరిని సామాన్యముగ యెప్పుడును బాధ్యునిచెయ్యరాదు. వార్తల విచక్షణాధికారము సంపాదకునికి వున్నది గనుక 'లా'ను అమలుపరచుటలో యుక్తాయుక్త విచక్షణ అవసరము. ఒక ఒడంబడికప్రకారము పత్రికా సంపాదకులకు స్వేచ్ఛయిచ్చి కొందరిపై పగతీర్చుకొనుటకు ప్రభుత్వము పూనుకున్నచో సైరం చెడిదిలేదు.

మీ రాష్ట్రమున 'హిందూ సమాచార్' అను వారపత్రిక స్వతంత్ర దినోత్సవ సంచికను వెలువరించినందుకు సంపాదకుని, ముద్రాపకుని, ప్రచురణ కర్తనుగూడా జైలుదండనకు గురిచేసిరి. అధికారుల సరంకుశత్వమునకి నిదర్శనము చాలును. మందుఅట్టి సంచికను ప్రచురించరాదని యెవరు తెలుపలేదు.

'స్వపరిపాలన' అను పదమును బ్రిటిషువారు గూడా ఉపయోగించుచున్నారు. స్వతంత్ర మన్నమాట చెవినిబడిన ప్రభుత్వోద్యోగులకు గంగవెర్రులు లెందు కెత్తవలెనో అర్థముగాదు. హిందూకలాని జుమ్మ ప్రచురించినందుకు 'సంసార్ సమాచార్' సొమ్ము రూ 1,000 వశపరచుకొని 3,000 కొత్త ధరావతు నడిగిరి. దైనందిన వ్యవహారములందును, సంపాదకీయములందును అనవసర జోక్యము కలుగజేసుకొని అధికారము దుర్వినియోగము చేయుట పాడిగాదు.

శ్రీమతి సరోజినీదేవిపై కేంద్ర ప్రభుత్వము విధించిన ఆంక్షలుగూడా సరసముగ గాని, సహేతుకముగ గాని లేవు. ఆమె ప్రకటనలు పత్రికలకు శోభనుగూర్చును. అకారణ వుత్తర్వులను సంపాదకులు సహించజాలరు. ఈవిషయమున కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాలతో కొన్ని రాష్ట్ర ప్రభుత్వములవారే కీభవించుటలేదు మనము వెయ్యికళ్లతో మన హక్కులగాపాడుకొనుచుండవలెను. మనము గనుక ఆక్షేపించి అడ్డుపెట్టి యుండనిచో ప్రభుత్వ ప్రచార ప్రకటన చాలా అసహ్యా మయ్యెడిది. ఆంగ్లో హైదవ పత్రికలు ప్రభుత్వమునకు ముక్కుకు త్రాడు పోసి లాగుకొనిపోవు రోజులుగూడా పోయినవి. భారతదేశ మన నిలదిపోయిన ఐరోపియులు భారత దృఢధర్మ నలవరచుకొందురుగాక.

మన ప్రభుత్వమే మనకన్నచో, మన పత్రికలగూడ చక్కగా అలరారుచుండెడివి మీ సంఘమునందు హిందువులు, ముస్లిములుగూడా వుండుట మీ దావహము సింధులో వున్న 40 పత్రికలలో మూడే అంగ భాషవి. ముందు దేశభాషా పత్రికలను ఇంకను హెచ్చవలవు. కొన్ని దేశభాషా పత్రికలు ఆంగ్లపత్రికల తలదన్నినవి కొన్ని సమానహోదా కు వచ్చినవి.

మనము సాధించవలసినది చేర్చుకొనవలసినదిఎంతయోకలదు 'పత్రికలవార్తలు' అని ప్రజలు చులకనచేయు భావము పోవలెను. మన పత్రిక లెంత ఉత్తమప్రమాణములపై నడిపిన ప్రజలవంతిపైకి తేవచ్చును. భావ, ప్రయోగము, వ్యాకరణము అన్నియు నన్యముగ ఉపయోగించవలెను. నీరక్షీర న్యాయమున ఒడుదుడుకులు లేకుండా మనము ప్రయాణవలెను.

ఇక జీతములమాట. తక్కువజీతములపై నడపుకొనువారి నాసానుభూతి యున్నది. అన్ని రాష్ట్రములందును ఒక ప్రమాణము వీలు గాకపోవచ్చు. సింధురాష్ట్రమునకు సంబంధించినంతవరకు పున్నయ్యగారి నిధాన్యులనే శిక్షసావహింతుము. శ్రీ బ్రెల్వీగారి చిలవవల్ల పత్రికా రచయితల కడుగడ్డు గట్టెక్కినవని ఆశించవచ్చు.

నెహ్రూపత్రిక నేషనల్ హెరాల్డు ప్రచురణకు అధికారులు అనుమతించలేదనువార్త దిగ్భ్రమ గొలిపినది. ఇది రాజకీయకారణములవల్ల కాదనియు, ఇక కాగితము కొరతే అయివచో అది గూడా ఎట్లో సరిపుచ్చవలెననియు విన్నవించుచున్నాను. ప్రతిష్టంభన పరిష్కారముతో మన ఇక్కట్లు తీరగలవు. ఆ ముహూర్తమునకు మనమందరము చూచెదము. భారతప్రజల పైన మనము ఈగవాలనివ్వరాదు. ప్రజలహక్కుల కంటికి రెప్పవోలె కాచుభారము మనది. భారతస్వాతంత్ర్యము పత్రిక అంగరక్ష, జాతీయగౌరవమునకు శ్రీరామరక్ష.

కాగితం రేషనింగు

వాణిజ్యసభ్యుని ప్రకటన

సిమ్లా, జూలై 8: దేశమునందలి కాగితపు పరిస్థితి ఆధ్వాన్నము కాకుండ చేయుటకు 'కాగితంరేషను' పద్ధతి అమలు చేయబడెనని యునైటెడ్ ప్రెస్‌వారితో ముచ్చటించుచు ఇండియాప్రభుత్వ వాణిజ్యశాఖ సభ్యుడగు సర్. అజిజుల్ హక్కుగారు చెప్పిరి. రేషనింగువల్ల కోటాప్రకారం కాగితం పంపకము సుకరమగునని ఆయన చెప్పెను. ఇటీవల జారీచేయబడిన కాగితం కంట్రోలు ఆర్డరు విషయమై ప్రస్తావించిన నిబంధనలను ఉదారబుద్ధితో అమలు చేసెదరనియు, కాలక్రమేణ ఉత్తరువు కాఠిన్యము తగ్గింపవచ్చుననియు ఆయన చెప్పెను.

వస్తువులు వాడుకొనువారి కేంద్రసంఘ సభకు హాజరగుటకుగాను సర్. అజిజుల్ గారు జూలై 14 తేదీన సిమ్లానుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళెదరు. (యు. ప్రె)

"జనశక్తి" ముద్రణాలయపు కీపరుకు జరిమానా

మద్రాసు, జూలయి 6:

అనుమతిలేకుండా వార్తా కరపత్రాలను ప్రచురించారనే నేరమునకై తమిళనాడు విద్యార్థుల ఫెడరేషను కార్యదర్శి శ్రీ యస్. రామకృష్ణన్ "జనశక్తి" ముద్రణాలయపు కీపరు శ్రీ పి. రామమూర్తికి అయిదవ రాజధాని మేజిస్ట్రేటు శ్రీయుత కుమరయ్యగారు పత్రికా శాసనం సెక్షను 18 (1) 1942 ఆర్డినెన్సు 52 క్రింద చెరో రూ 10 జరిమానాలను నేడు విధించారు.

ఉపాధ్యాయినులు - గ్రామసేవిక పుద్యోగాలు

మద్రాసు విద్యాశాఖలో పనిచేస్తూన్న ఉపాధ్యాయినులు మిలిటరీ వెల్ఫేర్ డిపార్టుమెంటువారు అమలుపరుస్తూన్న స్కీములో గ్రామసేవికలుగా పనిచెయ్యటానికి డైరక్టరు అనుమతించవచ్చునని ప్రభుత్వం వారు దెలుపుతున్నారు. స్థానిక సంస్థలలో పనిచేయు స్త్రీలుమాత్రము అధ్యక్షునియొక్కగాని కార్యదర్శి అధికారి అనుమతిగాని తీసుకొనవలెను.

ఇద్దరు విద్యార్థుల అరెస్టు

ఆక్షేపణీయమైన కరపత్రాలున్నవేమో అను సందేహంమీద పోలీసువారు ఎస్తూరు గంగుచెట్టి రోడులోను, పురసువాక్కం వెల్లాల వీధిలోను రెండు యిండ్లను సోదా చేసినందు సోదాచేసిరి. ఆ సందర్భమున పోలీసులు శ్రీ సి. యన్. ఉమాశంకరం, శ్రీరామకృష్ణయ్యలను అను యిద్దరు విద్యార్థులను అరెస్టు చేసియున్నారు.

కమిషనరు సంచారం

హిందూ ధర్మాదాయములబోర్డు కమిషనరు శ్రీ టి. వి. కృష్ణరావుగారు యీ దినపరితి సంచారం చేయుదురు. జులయి 13 తేదీ మదరాసు విడచి 14 కడప, 15-17 అహోబిలం, 18-19 త్రిపురాంతకం, 20 రేపలి, 22 కైజరాబాదు, 23 మదరాసు

శ్రీ మొసలిగంటి తిరుమలరావుగారు

ఆగస్టు 1 తేదివరకు పెరోలు హెచ్చింపబడినది

మద్రాసు, జూలై 10: డిటెన్షనులో వుండి, జూన్ 6-వ తేదీ పెరోలుమీద విడుదల చేయబడిన శ్రీ మొసలిగంటి తిరుమలరావుగారికి ఆగస్టు 1-వ తేదివరకు పెరోలు హెచ్చింపబడినట్లు తెలుస్తున్నది.

జిన్ అండ్ ఆయిల్ ఫ్యాక్టరీ

అడ్డెకిచ్చు ప్రకటన

దిగుంటూరు మర్చంట్సు జిన్ అండ్ రైసు ఫ్యాక్టరీ లిమిటెడ్ కంపెనీవారి తాలూకు వర్కింగు ఆర్డరులోవున్న ఫ్యాక్టరీని అనగా యిన్‌జిన్ 1, బాయిలరు 1, ప్రత్తిరాటములు 10, పేకకొనగ డికాగ్టు కేటర్లు 3, ఆయిల్ యెన్జిన్లు 2, ఫిల్లరు 1, యితర యావత్తు మెషినరీయు న్నూ కాటాలు రాళ్లు వగయిరా విడి సామానులు న్నూ ఖిల్లింపులు ఖాళీస్థలమున్నూ ది 1-9-44 తేదీ లగాయితు రెండు సంవత్సరములకు అద్దెకు యివ్వబడును. ది 15-7-44 తేదీ సాయింత్రం 3 ఘంటల లగాయితు గుంటూరులో మా ఆఫీసువద్ద బహిరంగముగా పాట పాడించబడును. గనుక కావలసినవారు వచ్చి పాట పెట్టుకొనవలయును. పాట కాలమందు పాట మరతులు తెలపబడును. ఫ్యాక్టరీని చూడదలచినవారు యెప్పుడైనను వచ్చి చూచుకొనవచ్చును.

రావు బహదూర్ తెల్లాకుల జాలయ్య,

మేనేజింగు డైరక్టరు, గుంటూరు, 6-7-44.

కుష్ఠు, బొల్లివగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా

అశ్వగంధాదిలేహ్యం

మేహము, నిస్సత్తువ, శుక్రనష్టము, మధ్యనపుంసకత్వము, నరముల బలహీనత మొదలగునవి హరించి పుష్టి, తేజస్సును కలుగజేయును. అత్యద్భుతబలవర్ధకరసాయనం. 20తు॥దబ్బీ రు.1/12. పోస్టేజి అ. 12. మా 150 రకముల ఔషధముల ప్రభావములను తెలుపు క్యాటలాగు ఉచితము.

చరకాశ్రమము

92, పట్నంబజారు :: గుంటూరు.

కడుపునొప్పి

నీవటుల చిక్కువడితివా?

కడుపునొప్పి బాధనుండి విముక్తుడవు గమ్మనుచు ఎడతెగని ఆజీర్ణమును సహించి కడుపులో పుండు ఏర్పడువరకు ఆలసింపవలదు ఇందుకై

మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్

నీకు ముఖ్యావసరము

ఈ అమోఘమైన ఔషధము కడుపు సంబంధమైన జబ్బులను కుదుర్చుటలో అద్భుతమైనది. అధిక ఆమ్లమును తగ్గించును. లోపలి పుండుచే మంటబెట్టైను ఉపరిభాగములను సంరక్షించుటకై, మీద ఒక పొరను ఏర్పాటు చేయును. బాధ నుపశమింపచేసి, పిత్తమును పారద్రోలి, జబ్బు నివారణచేయును. తదుపరి సుఖాస్థితియు చెప్పనలవికాదు. నీవు తీసుకొను ప్రతి ఆహారము సంతోషకరముగ నుండుటయే గాక, నీకు మేలొనర్చును. కనుక మీ మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్‌ను సంపాదించుము.

హెచ్చరిక!

దొంగరకపు మందులను కొనకుము. ప్రతి ప్యాకెట్టు మీద నుంచు లేబుల్ మార్కయున్నూ, అలెక్స్ సి. మెక్లీన్ యొక్క సంతకమును గమనించుడు.

PREPARED ACCORDING TO A SPECIALLY SELECTED FORMULA

MACLEAN Brand Stomach Powder

IS SOLD IN MACLEAN BRAND WITHOUT THIS SIGNATURE

Alex. C. Maclean

తే — యూ — కు — క — థ — నెం. — 9

గృహమునందు తేనీరు సేవించువేళ.

గవ్యస్థానము

మా ఫ్యాక్టరీలలో పాత్రలు కలుపబడి, ప్యాకింగు చేయబడినతేయాకు దేశమంతటను మా స్వంత అమ్మకముదార్ల ద్వారా బట్వాడాచేయబడుటకు సిద్ధముగా నుండును.

భారతదేశమందలి ముఖ్య కేంద్రములన్నిట గల మా డిపోలనుండి మా అమ్మకముదార్లు తేయాకును తీసికొందురు. మా ఫ్యాక్టరీల నుండి తాజా తేయాకు తిరిగి డిపోలలో నింపబడుచుండును.

ఈ విధముగా, కొనువారికి తాజా సరుకు శీఘ్రకాలములో అందజేయబడుచుండుటచేత మీకు సేవించుటకు సౌరభము గల తాజా తేయాకు నమ్మకముగా లభ్యమగుచున్నది.

బ్రూక్ బాండు తేనీరు తయారుచేయునప్పుడు, అప్పుడు కాచిన నీటిని మాత్రమే వాడి తేయాకును నాలుగు నిమిషములు మాత్రమే మరుగనిండు.

బ్రూక్ బాండ్

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.